సాక్షి 24|7
సంగారెడ్డి
ఆదివారం 20-8-2017

ఒక ఫొటో వేల పదాలకు సమానం

- శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్
- కలెక్టరేట్‌లో వరల్డ్ ఫొటోగ్రఫీ డే

16లో

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

- 23న నారాయణఖేడ్‌లో ఏర్పాట్లు
- కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్

ఊతకర్ర
పెద్దల కోసం ప్రత్యేక చట్టం
వివరాలు 8&9

అభయహస్తానికి గ్రహణం?



ఏడాదిగా అందని పింఛన్లు

ఉపకారవేతనాల ఊసేలేదు ❖ లబ్ధిదారుల ఎదురుచూపులు

జిల్లాలో అభయ హస్తం సభ్యులు	1,663
ఇప్పటి వరకు మృతి చెందినవారు	74
65 ఏళ్లు పైబడి పింఛన్లకు మారిన వారు	67
వలస వెళ్లిన వారు	45
ప్రస్తుతం మిగిలిన పెన్షన్‌దారులు	1,475

సంగారెడ్డి జోన్: స్వయం సంఘంలో సభ్యురాలిగా ఉన్న ప్రతీ మహిళ 60 ఏళ్లు నిండిన తర్వాత నెలకు రూ.500 పెన్షన్ అందుకునేలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'అభయ హస్తం' పథకానికి గ్రహణం పట్టింది. గ్రామీణ మహిళలకు పూర్తి ఆర్థిక భరోసా కల్పించిన ఈ బీమా పథకం కింద సకాలంలో నిధులు రాక ఎందరో

- మిగతా 2లో▸

ఎన్నాళ్లకు!

- ★ సింగూరు నీటితో జలసిరి
- ★ బీడు భూములు కళకళ
- ★ వరినాట్లు వేసుకుంటున్న రైతులు

జోగిపేట(అందోలు): బోరుబావుల్లో నీరు లేక, వర్షాలు సరిగా కురవకపోవడంతో ఏళ్లుగా బీడుపడ్డ భూములన్నీ సింగూరు జలాలతో సాగుకు నోచుకుంటున్నాయి. అందోలు మండలం సంగుపేట, సాయిబాన్‌పేట, చందంపేట, అల్మాయిపేట ప్రాంతాలకు కాలువల ద్వారా నీరందించేందుకు గత సంవత్సరమే కాలువల నిర్మాణం చేపట్టినా భూ వివాదం కారణంగా యాసంగి పంటలకు నీరందించలేకపోయారు. ఖరీఫ్ సీజన్ వరకు తప్పకుండా ఈ గ్రామాలకు నీరందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాబూమోహన్ ఆయా గ్రామాల రైతులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు

- మిగతా 2లో▸

ఎన్నాళ్లకు!

▸మొదటిపేజీ తరువాయి



సంగుపేట ప్రాంతంలో వరినాట్లు వేసుకుంటున్న రైతులు

ఆయన అధికారులను ఆదేశించడంతో కొన్ని రోజులుగా ఈ నాలుగు గ్రామాలకు కాలువల ద్వారా నీరందేలా పనులు చేపట్టారు. కాలువలు పూర్తై శనివారానికి సంగుపేట ప్రాంతానికి నీరు చేరుకోవడంతో రైతులు ఉదయం నుంచే వరినాట్లు వేయడం ప్రారంభించారు. ఇన్నిరోజులు నీళ్ల వస్తాయో, లేదోనని వరినారు కూడా వేసుకోలేదు. ఇతర రైతుల నుంచి కొందరు నారుమళ్లను తెచ్చుకొని నాట్లు వేసుకుంటున్నారు. కాలువ పనులు పూర్తి కావడంతో నాలుగు గ్రామాలకు సుమారు 4వేల ఎకరాలకు నీరందే అవకాశం ఉంది. సింగూరు నీరు రావడంతో ఆ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూలీలు దొరకకపోవడంతో భూమి యజమానులే నాట్లు వేసుకునేందుకు రంగంలోకి దిగారు. చాలాకాలం తర్వాత పంట పొలాలు వరినాట్లతో కళ కళలాడుతున్నాయి. ఈ విషయమై ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఈఈ బాలగణేష్ 'సాక్షి'తో మాట్లాడుతూ.. యాసంగి సమయం లోనే కాలువలు పూర్తి కావాల్సి ఉన్నా భూ వివాదంతో అందించలేకపోయామని, ఖరీఫ్ సీజన్ వరకు నీరందించాలన్న పట్టుదలతో కాలువ పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. ఒక్క సంగుపేట గ్రామంలోనే సుమారు 500 ఎకరాల్లో వరినాట్లు వేసుకుంటున్నారని, స్వయంగా వారి పనులను పరిశీలించినట్లు వివరించారు. రైతులు సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

సంగారెడ్డిరూరల్: దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ శివలింగం తెలిపారు. కంది శివారులో గల ఓ దాబాలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌కు చెందిన జుబేర్, ఇలియాస్ కొంత కాలంగా పని చేస్తున్నారని తెలిపారు. శనివారం పని విషయమై దాబా యజమాని కాజీంతో జుబేర్, ఇలియాజ్‌కు గొడవ జరిగిందన్నారు. జుబేర్, ఇలియాజ్‌పై కాజీం దాడి చేశాడన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాజీంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

22న సైన్స్ అవగాహన సదస్సులు

కొండాపూర్(సంగారెడ్డి): జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో ఈనెల 22న బాలల సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు డీఈఓ విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సుస్థిరాభివృద్ధి, విజ్ఞాన శాస్త్రాభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, దివ్యాంగుల సంక్షేమంపై సైన్స్ ఉపాధ్యాయులకు సదస్సు జరుగుతుందన్నారు. ఉదయం పది నుంచి 12.30 గంటల వరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, మధ్యాహ్నం రెండు నుంచి 4.30 గంటల వరకు సంగారెడ్డిలోని గాంధీ సెంటినరీ హైస్కూల్‌లో ప్రైవేటు ఉపాధ్యాయులకు సదస్సు ఉంటుందన్నారు.

అభయహస్తానికి గ్రహణం

▸మొదటిపేజీ తరువాయి

ముదిమి వయస్సులోని తల్లులుపింఛన్ డబ్బుల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అభయహస్తంలో చేరిన సభ్యులకు బీమాతో ధీమానే కాకుండా పింఛన్, తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్, ఐటీఐ చదువుకునే విద్యార్థులు ఉంటే ఏడాదికి రూ.1,200 ఉపకార వేతనం చెల్లించేలా పథకం రూపుదిద్దుకుంది.

జిల్లాలో 56,234 మంది సభ్యులు

జిల్లాలో 56,234 మంది స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు పథకంలో సభ్యులుగా చేరారు. రోజుకు రూపాయి చొప్పున ఏడాదికి రూ.365 లబ్ధిదారులు చెల్లిస్తే ప్రభుత్వం తన వాటాగా రూ.365 చెల్లిస్తుంది. 18 నుంచి 59 సంవత్సరాల వరకు సభ్యులుగా చేరేందుకు అవకాశం కల్పించారు. కార్పస్ ఫండ్‌లో జమైన మొత్తం ఆధారంగా రూ.500 నుంచి రూ.2,200 చెల్లించాల్సి ఉంటుంది.

ఏడాదిగా చెల్లింపులు లేవు..

గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ పథకం కింద 1,663 మందికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున పింఛన్లు చెల్లించగా 11 నెలలుగా నిలిచిపోయాయి. దీనికి తోడు సభ్యుల్లో 74 మంది మరణించగా, 67 మంది ఆసరా పింఛన్‌లోకి మారడం, మరో 45 మంది వలస వెళ్లడం, బ్యాంకు ఆధార్ కార్డుతో అనుసంధానం కాకపోవడంతో వారి సంఖ్య 1,475కు చేరింది. వీటికి సంబంధించిన మొత్తం సుమారు రూ.88 లక్షలు, విద్యార్థుల ఉపకార వేతనాలు 12,924 మందికి ఏడాదికి రూ.1,200 చొప్పున రూ.1.55 కోట్లు పైచిలుకు రావల్సి ఉంది.

మూడేళ్లుగా రెన్యూవల్స్ లేవు..

టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లు పూర్తయినా ఈ పథకంలోని లబ్ధిదారుల బీమా ప్రీమియం రెన్యూవల్ చేయడం లేదు. సభ్యులకు మాత్రం కార్పస్ ఫండ్ నుంచి గత మార్చి వరకు బీమాను వర్తింపజేశారు. ఏప్రిల్ నుంచి రెన్యూవల్ చేయడం లేదని అధికారులు తెలిపారు.



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న డీఆర్‌డీఏ అధికారులు (ఫైల్)

బీమాతో లాభాలు..

ఇన్సూరెన్స్ చేయించుకున్న వ్యక్తి 18 నుంచి 59 సంవత్సరాలలోపు ఉండి దురదృష్ట వశాత్తు సహజ మరణం పొందితే రూ.30వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే, శాశ్వత వైకల్యం చెందితే రూ.75వేలు, పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.37,500 పాలసీదారుని నామినీకి చెల్లించడం జరుగుతుంది. వీటితో పాటు పాలసీదారులు మృతి చెందితే దహన సంస్కారాలకు రూ.5వేల తక్షణ సహాయంగా అందజేస్తారు.

నివేదికలు పంపాం..

గ్రామీణ నిరుపేదలు, మహిళలకు కొండంత అండగా ఉన్న వైఎస్ఆర్ అభయహస్తం పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని ఎంతోమంది విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం అసహాయులైన నిరుపేద మహిళలను దృష్టిలో ఉంచుకొని నిధులు విడుదల చేయాలి. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు పంపాం.

– డీపీఎం మోహన్

జోగిపేటలో భారీ వర్షం



వర్షంలో వెళ్తున్న విద్యార్థినులు



జోగిపేటలో కురుస్తున్న వర్షం

జోగిపేట(అందోలు): జోగిపేట పట్టణంలో శనివారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3.30 సమయంలో ప్రారంభమైన వర్షం సాయంత్రం 6.45 గంటల వరకు ఏకధాటిగా కురిసింది. ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. పాఠశాలలు వదిలిపెట్టే సమయం కావడంతో వర్షంలో విద్యార్థులు తడిసి ముద్దయ్యారు. ఉదయం నుంచే వాతావరణం చల్లబడింది. రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. ఏకధాటిగా వర్షం కురుస్తుండడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడడం కనిపించింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు తెరిచి ఉన్నప్పటికీ వర్ష ప్రభావంతో వ్యాపారం జరగలేదు. గుంతలు ఉన్న చోట నీరు నిలిచింది. స్థానిక పోస్టాఫీసు ముందు జాతీయ రహదారిపై నీరు నిల్వ ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

పనుల్లో జాప్యాన్ని సహించేది లేదు




మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్

సంగారెడ్డి అర్బన్: రోడ్లు భవనాల శాఖ ద్వారా పనులు నత్తనడకన చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ అన్నారు. తన చాంబర్‌లో శని వారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, సభ్యులతో కలిసి స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథలో ఇంట్రాపైపులైన్లు వేసి గ్రామాలకు నీటి సరఫరా చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. రూ.90 వేల విద్యుత్ బిల్లు రావడంతో గుండెపోటుతో మృతి చెందిన జహీరాబాద్ మండలం డిడ్గి గ్రామానికి చెందిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, ఇలాంటి తప్పిదాలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. విద్యుత్ సమస్యలన్నింటినీ పరిష్కరించి ఆక్రమణకు గురవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలన్నారు. ఉపాధిహామీ పథకం, గతవేసవిలో వాటర్ ట్యాంకుల నీటి సరఫరా బాకాయిలను విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సభ్యులు మనోహర్‌గౌడ్, కె.ప్రభాకర్, సత్తయ్య, శ్రీకాంత్‌గౌడ్, జెడ్పీ సీఈఓ టి.రవి, జెమ్మ, కరీంసాబ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగును నిర్మూలిస్తాం

ఈఎస్ చంద్రయ్యగౌడ్

నారాయణఖేడ్:


ఈఎస్ చంద్రయ్యగౌడ్

గంజాయి సాగును పూర్తిగా నిర్మూలిస్తామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రయ్యగౌడ్ తెలిపారు. శనివారం నారాయణఖేడ్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంతో పోలిస్తే గంజాయిసాగు ఇటీవల బాగా తగ్గిందన్నారు. పక్షం రోజుల్లో ఆరేడు కేసులను నమోదు చేశామన్నారు. 6 వేల మొక్కలను ధ్వంసం చేశామన్నారు. గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాన్‌బేయిలబుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులు గంజాయిని సాగు చేయకూడదన్నారు. నాటుసారా తయారీని జిల్లాలో దాదాపు పూర్తిగా నిరోధించామన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో ఇటీవల రెండు కేసులు మాత్రమే నమోదైనట్లు తెలిపారు. 2015 జనవరి నుంచి 2016 సెప్టెంబర్ 30వ తేదీ వరకు నాటుసారా తయారీ, విక్రయాలపై కేసులు నమోదై బైండోవరైన వారికి... సారాతయారీ, విక్రయాలు మానుకున్నందుకు పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 179 మందిని ఎంపిక చేశామన్నారు. ఇందులో 125 మందికి పునరావాసం కింద రూ.2 లక్షలలోపు ఆసక్తి గల రంగాల్లో పథకాలు ఇప్పించినట్లు తెలిపారు. మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీకంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నారాయణఖేడ్‌లో మూడు కేసులు నమోదు చేసి ఒక్కో దుకాణానికి రూ.1.50 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. గంజాయిసాగు, రవాణాపై ఫోన్ 94409 02745లో సమాచారం అందించాలని కోరారు.

ఎండుగంజాయి స్వాధీనం

నిందితుడిని అరెస్టు చేసిన ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు


నిందితుడిని అరెస్టు చూపుతున్న ఎస్ఐ

రామాయంపేట(మెదక్): ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎండుగంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన దంతేపల్లి పంచాయతీ పరిధిలోని బిల్యా తండాలో శనివారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లక్ష్మణ్ కథనం ప్రకారం... ఆ తండాకు చెందిన రామావత్ కిషన్ ఇంటిలో గంజాయి ఉన్నట్లు మెదక్ డీటీఎఫ్ పోలీసులు సమాచారం అందింది. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు శనివారం కిషన్ ఇంటిపై దాడి చేశారు. విషయం తెలుసుకున్న కిషన్ సంచితో పాటు పారిపోయాడు. కిషన్‌ను అతని వ్యవసాయ బోరు వద్ద పట్టుకున్నారు. అతని సంచిలో అరకిలో ఎండు గంజాయి లభించింది. అతని వ్యవసాయ భూమి వద్ద పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. నిందితుడిని అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దాడుల్లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ దేవీదాస్, కానిస్టేబుళ్లు రవి, నర్సింలు, సరోజ, కృష్ణమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డెంగీతో విద్యార్థిని మృతి


శాలిని(ఫైల్)

పుల్‌కల్(అందోల్): డెంగీ సోకి విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చంక్రియాల్‌లో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ కథనం ప్రకారం... పుల్‌కల్ మండలం చంక్రియాల్ గ్రామానికి చెందిన శాలిని(11) బస్వాపూర్ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతోంది. శాలిని అనారోగ్యానికి గురి కావడంతో తండ్రి ఆంజనేయులు 15 రోజులుగా స్థానికంగా ప్రైవేటు వైద్యుని వద్ద చికిత్స చేయించారు. ఆమె ఆరోగ్యం కుదుట పడకపోవడంతో సంగారెడ్డిలోని గాయిత్రి ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యుల సూచిన మేరకు శుక్రవారం ఉదయం నిమ్స్‌కు తీసుకెళ్లారు. అప్పటికే శాలిని ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లాలని అక్కడ వైద్యులు సూచించారు. అక్కడి నుంచి సోమాజీగూడలోని యశోద ఆస్పత్రికి తీసుకెళ్లారు. ముందుగా రూ.లక్ష డిపాజిట్ చేయాలని, అయినా గ్యారంటీ ఇవ్వలేమని అక్కడి వైద్యులు చెప్పారు. చేసేదేమీ లేక నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి శాలిని మృతి చెందింది. శాలినికి ముందుగా టైఫాడ్ వచ్చిందని, అనంతరం తెల్లకామెర్లు అటాక్ అయి గెండీగా మారిందని వైద్యులు నిర్ధరించారు.

విద్యార్థి మృతిపై సంతాపం

బస్వాపూర్ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న శాలిని అనారోగ్యంతో మృతి చెందడంపై పాఠశాల ప్రిన్సిపాల్ జోస్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు. శాలిని ఆత్మకు శాంతి కలగాలని ఉదయం పాఠశాల ప్రారంభ సమయంలో రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం ఏబీవీపీ మండల అధ్యక్షుడు ఓం ప్రకాశ్ ఆధ్వర్యంలో శాలిని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. విద్యార్థిని మృతికి సంతాపసూచకంగా పాఠశాలను సెలవు ప్రకటించారు.

విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

సంగారెడ్డి రూరల్: విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన కంది మండల పరిధిలోని వడ్డెనగండి సుగుణమ్మ తండాలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామ సర్పంచ్ సుగుణమధు కథనం ప్రకారం... ఆ తండాకు చెందిన స్వప్న(23) తన ఇంట్లో పని చేసుకుంటోంది. ఈ క్రమంలో బట్టలు ఆరవేసే వైరుకు విద్యుత్ ప్రసారమవుతోంది. ఆ వైరును తాకగానే విద్యుత్ షాక్‌కు గురై స్వప్న మృతి చెందింది. ఈ విషయమై రూరల్ ఎస్సై శివలింగంను వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జగదేవ్‌పూర్(గజ్వేల్): రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండల కేంద్రమైన జగదేవ్‌పూర్ గ్రామ సమీపంలో జరిగింది. ఎస్ఐ వీరన్న కథనం ప్రకారం... మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రోషిని రామయ్య, బీజీవెంకటాపూర్ గ్రామానికి చెందిన ప్రజలు జగదేవ్‌పూర్‌లో జరిగే సంతకు వచ్చారు. శనివారం రాత్రి ఆటోలో గొల్లపల్లికి చెందిన రోషిని రామయ్యతో పాటు పది మంది వరకు ఎక్కారు. డ్రైవర్ స్థానిక పెట్రోల్ పంపులో డీజిల్ పోసుకుని వస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజ్ఞాపూర్ నుంచి జగదేవ్‌పూర్ వైపు వస్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. ఆటోలో ఉన్న రోషిని రామయ్య (64) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ వీరన్న తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్ర గాయాలైన వారిని గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. రామయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేసుకొని నెల రోజులు గడవక ముందే..


జ్యోతి(ఫైల్)

వెల్దుర్తి(తూప్రాన్): ఇద్దరు పిల్లల తండ్రిని ఓ యువతి పెళ్లి చేసుకుని నెలరోజులు గడవక ముందే తనువు చాలించిన సంఘటన శనివారం వెల్దుర్తిలో చోటు చేసుకుంది. తూప్రాన్ సీఐ లింగేశ్వరరావు కథనం ప్రకారం... వెల్దుర్తి గ్రామానికి చెందిన పోతరాజు జ్యోతి(20) గత జూలై 25న ఇంట్లో చెప్పకుండా వెళ్లి పోయింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. రెండు రోజుల తరువాత నెల్లూరు గ్రామానికి చెందిన రాగుల బాబుతో పెళ్లి చేసుకొని పోలీసుస్టేషన్‌కు వచ్చారు. బాబుకు ఇదివరకే భార్య సంతోషి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు జ్యోతికి కౌన్సెలింగ్ ఇచ్చినా ఒప్పుకోలేదు. బాబు, జ్యోతి మేడ్చల్ ప్రాంతంలో కాపురం పెట్టారు. తనతో పాటు పిల్లలను చూడటం లేదని, ఎలా బతికేదని నెల్లూరులోని మొదటి భార్య సంతోషి తల్లిగారింటికి వెళ్లి కొడిపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలుసుకున్న బాబు, జ్యోతి శుక్రవారం రాత్రి నెల్లూరు గ్రామానికి వచ్చి విషం సేవించారు. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. 108 వాహనంలో వారిని సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా జ్యోతి మృతి చెందింది. బాబు పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు.

పాముకాటుతో బాలుడి మృతి

నంగునూరు(సిద్దిపేట): పాముకాటుతో బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సిద్దన్నపేటలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఖమ్మం జిల్లా మండల కేంద్రమైన బియ్యారం గ్రామానికి చెందిన శ్రీనివాస్, మాణిక్యమ్మ వలస కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. సిద్దన్నపేట నుంచి మల్లారం వరకు చేపట్టిన రోడ్డు పనుల్లో భాగంగా గ్రామానికి చెందిన కొందరు కూలీలతో కలిసి సిద్దన్నపేట గ్రామ శివారులో కొట్టంలో తాత్కాలికంగా నివాసం ఉంటున్నారు. శనివారం తెల్లవారుజామున శ్రీనివాస్ కుమారుడు సిద్దు(6)ను పాము కాటు వేసింది. దీంతో సిద్దు అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన తల్లిదండ్రులు నంగునూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్లు లేక పోవడంతో సిద్దిపేటలోని ఎమ్‌సీహెచ్‌కు తరలించారు. అప్పటికే సిద్దు మృతి చెందడంతో బాబును స్వగ్రామానికి తీసుకెళ్లారు. నంగునూరు ఆస్పత్రిలో డాక్టర్లు లేకపోవడంతో పరిస్థితి విషమించిందని, సకాలంలో చికిత్స అందిస్తే బాబు ప్రాణాలు దక్కేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య


మృతిచెందిన గోపాల్

వటపల్లి(అందోల్): మనస్తాపానికి గురై వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటన మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... నాగులపల్లిలో వారం రోజులు క్రితం గొల్ల గాలయ్య మృతి చెందాడు. అతని సమాధి వద్ద హక్కుల విషయంలో మంగళి గోపాల్(48)కు, చాకలి చంద్రయ్యకు గొడవ జరిగింది. కక్ష గట్టిన చెంద్రయ్య భార్య పద్మమ్మ, శంకరయ్య భార్య సుశీలమ్మ ఇద్దరు కలిసి వారి ఇంటి ముందర నుంచి వెళ్తున్న గోపాల్‌ను పిలిచారు. మాకు ఎదురు తిరిగి గొడవ పెట్టుకుంటావా? అంటూ చీపురు కట్టలు, చెప్పులతో గోపాల్‌పై దాడి చేశారు. దీంతో మనస్తాపానికి గురైన గోపాల్ ఇంటికి వచ్చాడు. ఆడవాళ్ల చేతుల్లో దెబ్బలు తిన్న తరువాత బతకడం ఎందుకని నాగమ్మతో వాపోయాడు. తనను కొట్టిన వారి ఇంటికి దగ్గరలోనే పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఏసయ్య తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
28.0°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి




మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



కొమురవెల్లి ఆలయ సమాచారం

మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధమండపం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు.

నిత్య పూజలు:ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో ఆదివారం గదుల సమాచారం:
రూ.300 గదులు 52 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 22 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201
ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి పోచయ్య ఫోన్: 95537 83488



Padi-Panta



జీవాలు జర భద్రం



గొర్రెలు, మేకల మంద

గజ్వేల్: ప్రస్తుత వర్షాకాలంలో గొర్రెలు, మేకలను వివిధ రకాల వ్యాధులు దాడి చేసే ప్రమాదముంది. నివారణ చర్యలతోనే గొర్రెలను, మేకలను సంరక్షించుకోవచ్చని గజ్వేల్ మండలం రిమ్మనగూడ ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి నరేందర్‌రెడ్డి చెబుతున్నారు. ప్రధానంగా పీపీఆర్ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై ఆయన అందించిన సలహాలు, సూచనలివీ..

పీపీఆర్ : దీన్ని పుర్రు రోగం, సుడో ఆర్‌పీ, గోట్ ప్లేగు అని కూడా పిలుస్తారు.

వ్యాధి సోకే కాలం : జనవరి నుంచి ఆగస్టు. మేకల కంటే గొర్రెలకే ఈ వ్యాధి ఎక్కువగా సోకుతుంది. పెద్ద గొర్రెలకంటే చిన్న వాటిలో ఎక్కువగా సోకి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. మరణాలు కూడా ఎక్కువగా ఉంటాయి.

దేని ద్వారా సోకుతుంది : పారామిక్సో జాతికి చెందిన మార్బిల్లో వైరస్ ద్వారా.

ఎలా సోకుతుంది : కొత్తగా కొనుగోలు చేసిన గొర్రెలు, మేకల్ని మందలో కలిపే సందర్భంలో.

లక్షణాలు :
- అధిక జ్వరం 106 నుంచి 108 ఫారెన్‌హీట్ డిగ్రీలు.
- జ్వరం ప్రారంభమైన 2–3 రోజుల తర్వాత పలు చటి, నలుపు రంగు విరేచనాలు.
- చిగుళ్లు, పెదవులు, నాలుక, నోరుపై పొక్కులు ఏర్పడతాయి. అవీ వాచి మేత మేయలేక 7 నుంచి 10 రోజుల్లో చనిపోతాయి.
- దగ్గు, రక్తంతో కూడిన చీమిడి వస్తుంది. శ్వాస కష్టంగా మారుతుంది.
- చూడి గొర్రెలు ఈడుసుకుని పోతాయి.
- వ్యాధి సోకిన మందల్లో 50 నుంచి 70 శాతం జీవాలు మరణించే ప్రమాదముంటుంది.

చికిత్స : వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి సత్వర చికిత్స చేయిస్తే 50 శాతం జీవాలు రక్షించబడతాయి. సాధ్యమైనంత త్వరగా యాంటీబయోటిక్ ఇంజక్షన్లు వరుసగా 3 నుంచి 5 రోజులు వేయించాలి.

గొర్రెలు, మేకల్లో వ్యాధి నివారణ ఇలా..
రిమ్మనగూడ ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి నరేందర్‌రెడ్డి (సెల్ : 95050 56118) సలహాలు, సూచనలు



నివారణ :
- పీపీఆర్ టీకాలు ప్రతి ఏటా జనవరి నెలలో వేయించాలి.
- గొర్రెల పాకలను 5 శాతం ఫార్మలిన్ గానీ ఫినాయిల్ ద్రావణంతో శుభ్రం చేస్తే వైరస్ నశిస్తుంది.
- పత్తి, మిరప తోటల్లో క్రిమి సంహారక మందులు చల్లిన సందర్భాల్లో పంటల అవశేషాలు, మేతలు తినడంవల్ల కలిగే లక్షణాలు పీపీఆర్ వ్యాధిని పోలి ఉంటాయి కాబట్టి వ్యాధి నిర్ధారణ సరిగా చేసి అవసరాన్ని బట్టి టీకాలు వేయించాలి.

ఉద్యాన పంటలకు ములుగు యూనివర్సిటీ దోహదం

ములుగు(గజ్వేల్): రాష్ట్రంలో ఉద్యానవన పంటలకు ఊతంగా ములుగు ఉద్యానవన యూనివర్సిటీ దోహదపడనుందని ఉద్యానవన శాఖ కమిషనర్ వెంకట్ రాంరెడ్డి పేర్కొన్నారు. ములుగు ఉద్యానవన యూనివర్సిటీ స్థలంలో పెంచుతున్న మామిడి, బత్తాయి మొక్కలతోపాటు సాగు చేసిన పసుపు పంటను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇజ్రాయిల్ టెక్నాలజీ ద్వారా మొట్టమొదటిసారిగా ఇక్కడ ఈ మొక్కలను పెంచుతున్నామన్నారు. ఈ విధానంపై రైతులకు శిక్షణ కూడా ఇస్తామన్నారు. ఇజ్రాయిల్ టెక్నాలజీ ద్వారా రైతులు మామిడి తోటలను సాగు చేసినట్లయితే ఏడాదికి ఎకరానికి రూ.6 లక్షల ఆదాయం పొందవచ్చని సూచించారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలను సాగు చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ కృషి, పట్టుదలతో ప్రపంచంలోనే రాష్ట్రం హార్టికల్చర్ హబ్‌గా మారబోతుందని చెప్పారు. సీతాఫలాల ద్వారా కూడా అధిక లాభాలు పొందవచ్చని వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి రామలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్లు లత, వేణుగోపాల్, పద్మనాభం పాల్గొన్నారు.



పసుపు పంటను పరిశీలిస్తున్న వెంకట్‌రాంరెడ్డి తదితరులు



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	125	145

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూ వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సాక్షి
మన సంగారెడ్డి
sunday special
ఆదివారం | ఆగస్టు | 20 | 2017



హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 99854 89901, సంగారెడ్డి రూరల్: 77021 08156, సంగారెడ్డి అర్బన్: 95737 01997, సంగారెడ్డి జోన్: 85019 25249, సదాశివపేట:97053 47294
సదాశివపేట రూరల్: 93464 69540, కొండాపూర్: 99893 26068, హత్నూర: 99669 10336, సంగారెడ్డిక్రైం: 94935 37021

public voice

మురుగు కాల్వలు నిర్మించాలి



సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో ప్రధాన మురుగు కాలువ నిర్మాణం లేకపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది.దీంతో తరచుగా మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి.అయినా మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఫాగింగ్ చేయడం లేదు.

–చండీశ్వర్

ఇబ్బందులు పడుతున్నాం



మున్సిపల్‌లోని 9 వ వార్డులోని ప్రధాన మురుగు కాలువను శుభ్రం చేయకపోవడం, ఇళ్ల మధ్యన చేపట్టిన పనులను అర్థాంతరంగా నిలిపి వేయడంతో ఆరు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.ముందే వర్షాకాలం కావడంతో ప్రధాన కాలువను శుభ్రం చేయకపోవడంతో దోమలతో పాటు దుర్గందం వ్యాప్తి చెందుతోంది-నర్సింహాగౌడ్, బ్రాహ్మణవాడ

రోడ్డు గతుకులమయం



సంగారెడ్డి పాత పట్టణ పరిధిలోని బ్రాహ్మణవాడలో ప్రధాన రహదారులు సక్రమంగా లేకపోవడం, రోడ్డంతా నీటి కనెక్షన్ల కోసం తవ్వడంతో గతుకులమయంగా మారింది.దారి గుండా ప్రయాణం చేయాలంటే వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.

–శ్రీశైలం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ఫొటోగ్రఫీకి దర్పణం



సంగారెడ్డి ఐబీ గెస్ట్‌హౌస్ నుంచి వెళ్తు న్న ఒంటెద్దు బండిని వాహన అద్దంలో 'సాక్షి' కెమెరా ఇలా బంధించింది

-సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

భక్తిశ్రద్ధలతో పూజలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్లో గల వేంకటేశ్వరాలయంలో చివరి శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో పూజలను నిర్వహించేందుకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. సుప్రభాత సేవ, అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించి ఆ కలియుగ వేంకటేశ్వరుని తనివితీరా దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వేంకన్న, ఉప సర్పంచ్ ఒగ్గ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పోచన్న, సంగన్నపటేల్‌లున్నారు.

కరాటే పోటీల్లో చిన్నారి ప్రతిభ



మవతే కా షిటోర్యా కరాటే 16వ జాతీయ స్థాయి పోటీల్లో సంగారెడ్డికి చెందిన ఎనిమిదేళ్ల చిన్నారి సిసిలియ ప్రతిభను చాటింది.ఈ నెల 12 నుండి 13 వరకు చెన్నై జేజే ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బాలబాలికల పోటీలలో ప్రతిభ కనబరచి మూడో స్థానంలో నిలిచింది. స్థానిక కరుణ హైస్కూల్లో 4వ తరగతి చదువుతున్న సిసిలియ 25 కిలోల విభాగంలో బ్రౌన్ బెల్ట్‌ను సాధించింది. ఆలిండియా అధ్యక్షుడు జేఎస్ కళనిమణి చేతుల మీదుగా మెమెంటోను పొందింది.మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని రాష్ట్రానికి, తల్లిదండ్రులకు,కోచ్ ఆంథోనిజ్యోతికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని స్కూల్ ప్రిన్సిపల్ దీప, ఉపాధ్యాయ బృందం అభినందించారు. -సంగారెడ్డిజోన్

నేత్రపర్వం



సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోనిఎడ్లబజార్ బసవేశ్వర మందిరంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణ మహోత్సవం అనంతరం శుక్రవారం రాత్రి దేవతమూర్తుల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు తిలక్‌రోడ్డు మీదుగా శ్రీ బసవేశ్వర విగ్రహం వరకు చేరుకుంది.

సమస్యల్లో గణేష్‌నగర్

సంగారెడ్డి టౌన్: పట్టణంలోని 21వ వార్డు గణేష్‌నగర్ వాసులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా నాలాతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. పూర్తి స్థాయిలో నాలాను నిర్మించాల్సి అవసరం ఉంది. నారాయణరెడ్డి కాలనీ, మార్క్స్‌నగర్, సాయిమాణిక్యనగర్, సంజీవ్‌నగర్, గణేష్‌నగర్ పరిధిలో రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉంది. కాలనీ పరిధిలో కుక్కల బెడదతో పాటు మురుగు కాలువలతో పాటు ప్రధాన నాలా వలన దోమలు ఎక్కువై కాలనీలో స్వైర విహారం చేస్తున్నాయి. సమస్యలను ఎంత కాలంలో పరిష్కరించి ప్రజల ఇబ్బందులను దూరం చేస్తారు. కాలనీ సమస్యలకు కలుపుకోవాలి. ప్రధాన రహదారి నుండి మోర్ సూపర్ మార్కెట్ పక్కనుండి వెళ్లే రహదారి నారాయణ్ రెడ్డి కాలనీ, మార్క్స్ నగర్ ను కలుపుతున్న రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. వందలాది మంది ప్రయాణికులకు పాదచారులకు ఇబ్బందికరంగా ఉంది వర్షం పడితే నీరు నిలిచి రాకపోకలకు అవరోధంగా మారింది . ఐటీఐ రోడ్డు పక్కన కాలువ నిర్మించకపోవడంతో మురుగు నీరు రోడ్డు పైకి వచ్చి దుర్గంధం వెదజల్లుతోంది. మురుగు కాలువ నిర్మించాల్సి ఉంది.

కౌన్సిలర్ వాయిస్



ఇప్పటికే వార్డు పరిధిలో 30 శాతం అభివృద్ధి జరిగింది. ఈ వార్డుతో పాటు వివిధ వార్డుల నుంచి వచ్చే మురుగు నీరు ప్రధాన నాలా ద్వారా పట్టణ వెలుపలికి వెళ్తోంది. ఈ ప్రధాన నాలా వార్డు పరిధిలో ఉంది. దీని నిర్మాణం కోసం రూ.5 నుంచి 6 కోట్లు అవసరంఅవుతాయి. ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. నారాయణరెడ్డి కాలనీ,మార్క్సనగర్, సాయి మాణిక్యనగర్, సంజీవ్‌నగర్, గణేష్ నగర్ పరిదిలో 65 లక్షల రూపాయాల నిధులు మంజూరు అయినందున వచ్చే మాసంలోపు ఆయా కాలనీల పరిధిలో రోడ్లు వేయడం జరుగుతోంది. దీంతో మొత్తం 60 శాతంఅభివృద్ది పూర్తి అవుతుంది. పదవికాలం ముగిసేలోపు వందశాతంఅభివృద్ధి చేస్తా.

-గోవర్ధన్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్

సేవాగుణం అలవర్చుకోవాలి

జహీరాబాద్ టౌన్: విద్యార్థి దశ నుంచి సేవాగుణం అలవర్చుకోవాలని రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి సత్యనారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని వశిష్ఠ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ కార్యాక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సిద్దారెడ్డి మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ మారుతిరావు, ప్రోగాం అధికారి టి.అమర్‌నాథ్, డైరక్టర్లు సంజీవ్‌రావు, చంద్రకాంత్, సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జగదీశ్వర్ పాల్గొన్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధంలేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చెట్లతోనే మానవ మనుగడ

- ప్రతి ఒక్కరూ 5 మొక్కలు నాటాలి
- చెర్యాల పాఠశాలలో మొక్కలు నాటిన అదనపు డీజీపీ గోవింద్‌సింగ్



చెర్యాల పాఠశాలలో మొక్కలు నాటుతున్న అదనపు డీజీపీ గోవింద్‌సింగ్ తదితరులు

సంగారెడ్డిరూరల్: చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను నిర్లక్ష్యం చేయొద్దని సీఐడీ విభాగం అడిషనల్ డీజీపీ గోవింద్‌సింగ్ అన్నారు. కంది మండల పరిధిలోని చెర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి డీజీపీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు గాలులను పీల్చి మానవులకు అవసరమైన ఆక్సిజన్‌ను చెట్లు అందజేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ 5 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో గత ఏడాది 80లక్షల మొక్కలు నాటినట్లు చెప్పారు. ఈ ఏడాది కోటి 20 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కాలుష్యం బారిన పడకుండా వుండేందుకు విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్, చెస్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్పీ సీఐడీ ప్రకాష్‌జాదవ్, డీఎస్పీలు తిరుపతన్న, వెంకటేష్, ఉదయ్‌కుమార్, శిరీష, సీఐలు వెంకటేశ్వర్లు, ఉదయ్, విద్యాసాగర్, సురేష్‌కుమార్, చిట్టీ, సర్పంచ్ పోచారం చంద్రకళ రాములు, ఎంపీటీసీ కవితచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పండుగలను కులమతాలకతీతంగా నిర్వహించుకోవాలి

ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

జహీరాబాద్ టౌన్: ప్రజలు పండుగలను కులమతాలకతీతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. జహీరాబాద్‌లోని రాయల్‌కోర్టు ఫంక్షన్ హాల్‌లో శనివారం పోలీసులు ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకరి పండగలను మరొకరు గౌరవించాలన్నారు. పండుగలను శాంతియుతంగా నిర్వహిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. వినాయక చవితి, బక్రీద్ పండుగలు కలిసి వస్తున్నందున సోదరభావంతో నిర్వహించుకోవాలన్నారు. ఆర్డీఓ అబ్దుల్ అహ్మద్, డీఎస్పీ నల్లమల రవి మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం మత సామరస్యానికి ప్రతీకని, ఆ పేరును అలాగే నిలబెట్టాలని అన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని అన్న వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఉంటారని, భవిషత్‌లో కూడా అలాగే ఉండాలని కోరారు. సమావేశంలో జహీరాబాద్ టౌన్ సీఐ సదా నాగరాజు, ఎస్ఐలు రాజశేఖర్, శ్రీకాంత్, హెచ్.రాజశేఖర్, సుభాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అజమత్ పాషా, కౌన్సిలర్లు రాజశేఖర్, మోతీరాం, రవికిరణ్ గుప్తా, రాములు నేత, రాజకీయ నాయకులు ఎం.శివకుమార్, మాణిక్‌రావు, లుక్మాన్, మంకాల్ సుభాష్, మురళీకృష్ణగౌడ్, వైజ్యనాథ్, మల్లికార్జున్ పాటిల్, శ్రీనివాస్‌గుప్తా, సుధీర్ బండారీ, భాస్కర్, సరీన్ జాన్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేత

సంగారెడ్డి జోన్: హైదరాబాద్ సంస్థాన విమోచన వినోత్సవం సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కాసాల బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాటాల ఫలితంగా దేశానిక స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ప్రజలపై నిజాం అకృత్యాలు, అత్యాచారాలు పెరిగి పోవడంతో అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్ చొరవతో పోలీసు చర్య ద్వారా హైదరాబాద సంస్థానానికి విముక్తి లభించిందన్నారు. సత్యనారాయణ, నందీశ్వర్‌గౌడ్, మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, గోదావరి అంజిరెడ్డి, వేణుమాదవ్, విజయలక్ష్మీ, అమర్‌సింగ్, సురేందర్‌రెడ్డి, అదెల్లా రవీందర్ పాల్గొన్నారు.

ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి



మాట్లాడుతున్న తెలంగాణ లంబాడా యువజన సంఘం నాయకులు

నారాయణఖేడ్: ప్రభుత్వం గతంలో చెప్పిన విధంగా ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని తెలంగాణ లంబాడా యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్, ఉపాధ్యక్షుడు నారాయణజాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వివిధ శాఖల్లో ఇన్‌చార్జి అధికారులను కొనసాగించకుండా రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరారు. నిరుద్యోగులకు మభ్య పెట్టకుండా వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. కొత్త జిల్లాల ప్రకారంగానే ఉద్యోగాల భర్తీ చేపట్టాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీనివాస్ జాదవ్, జైపాల్ రాథోడ్, మున్యానాయక్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి టౌన్: తెలంగాణ రాష్ట్రం వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రం బీసీ స్టడీ సర్కిల్లో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన ఫారెస్ట్ డిపార్టుమెంట్‌లో ఫారెస్ట్ బీట్, సెక్షన్, రేంజ్ ఆఫీసర్స్ పరీక్ష రాయడానికి ఉచిత శిక్షణ కోసం అర్హులైన బీసీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్‌బీసీ స్టడీసర్కిల్ వెబ్ సైట్‌లో దరఖాస్తు ఫారంతో పాటు పూర్తి నోటిఫికేషన్ లభిస్తుందని తెలిపారు . దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా నోటిఫికేషన్‌లో తెలిపిన విధంగా ఈ నెల 21 నుంచి 31వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నమోదు చేసుకోవాలన్నారు. తరగతులు సెప్టెంబర్ 4 నుంచి సంగారెడ్డిలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ప్రారంభమవుతాయన్నారు. గ్రామీణ అభ్యర్థుల ఆదాయం రూ.1.5 లక్షలు, అర్బన్ ఏరియా అభ్యర్థుల ఆదాయం రూ.2 లక్షలు దాటకూడదని తెలిపారు. ఫోన్ 08455-277015.

రుబెల్లా టీకాలు వేయించాలి

డీఎం అండ్ హెచ్ఓ మోజీరావ్‌రాథోడ్



టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న రాథోడ్

జిన్నారం(పటాన్‌చెరు): తట్టు, రుబెల్లా టీకాలను తప్పకుండా వేయించాలని డీఎం అండ్ హెచ్ఓ మోజీరావ్ రాథోడ్ సూచించారు. శనివారం గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో చేపడుతున్న టీకాల కార్యక్రమాన్ని రాథోడ్ స్వయంగా పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి టీకాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రజలతో మాట్లాడి చిన్నారులకు తప్పక టీకాలను వేయించాలని సూచించారు. తట్టు, రుబెల్లా టీకాలను 5 నుంచి 15 ఏళ్ల వయస్సున్న ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా టీకాల కార్యక్రమాన్ని విజయవతంగా నిర్వహిస్తున్నామన్నారు.

'సాక్షి' ఫొటో జర్నలిస్ట్‌కు అవార్డు



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో బంగారు తెలంగాణ కేటగిరీలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంపై బెస్ట్ ఫొటో తీసినందుకు సంగారెడ్డి జిల్లా ఫొటో జర్నలిస్ట్ శివప్రసాద్ కన్సోలేషన్ ప్రైజ్ (ప్రోత్సాహక బహుమతి) దక్కించుకున్నాడు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నుంచి బహుమతి అందుకున్నాడు.

ఓర్వలేకే ప్రతిపక్షాల విమర్శలు

ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్



మాట్లాడుతున్న ఫారూఖ్‌హుస్సేన్

దుబ్బాకరూరల్(దుబ్బాక): ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే ప్రతిపక్షపార్టీలు విమర్శలు చేస్తున్నాయని ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ విమర్శించారు. శనివారం దుబ్బాకలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మెడికల్ కళాశాల కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అనవసర రాద్ధంతం చేస్తున్నారని మండిపడ్డారు. సమైఖ్య పాలనలోని పాలకులు అవినీతికి పాల్పడుతూ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణకు బాటలు పడుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ డైరెక్టర్ గుండబోయిన వెంకటేశ్వర్లు, సికిందర్, ఆకుల దేవేందర్, బిజ్జ సత్తయ్య, ఎండీ సలీం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ లక్ష్మణ్‌రావు



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, లైబ్రేరియన్లు, ఉపన్యాసకులు

- డిజిటలైజేషన్‌తో లక్షలాది పుస్తకాలు అందుబాటులోకి..
- సాంకేతికను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలి
- రాష్ట్రస్థాయి 'సార్వత్రిక విద్యావనరులు' సదస్సులో వక్తలు

సిద్దిపేటఅర్బన్:

నిరంతర పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెరుగుతుందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పుస్తకాలు చదవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ లక్ష్మణరావు విద్యార్థులకు సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ×సార్వత్రిక విద్యావనరులు₹ అనే అంశంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డిజిటలైజేషన్ వల్ల ప్రపంచంలోని విలువైన లక్షలాది గ్రంథాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు.

గ్రంథాలయ నిర్వహణలో వస్తున్న మార్పులను విద్యార్థులు, నిర్వాహకులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. 50 వేల పుస్తకాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద గ్రంథాలయం సిద్దిపేట కళాశాలకే సొంతమన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో గ్రంథాలయాల పాత్ర ఎనలేదని పేర్కొన్నారు. సదస్సు నిర్వహణ కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న పుస్తక వనరులను ఉపయోగించుకునేందుకే సదస్సు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం డాక్టర్ చెప్పెల హరినాథశర్మ అధ్యక్షతన జరిగిన టెక్నికల్ సెషన్‌లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ బి.రవి.. భారతీయ డిజిటల్ గ్రంథాలయం ఇన్‌ప్లిమెంట్, ఎనలిస్ట్ అనే అంశంపై ఇంటర్నెట్‌తో గ్రంథాలయాలను ఎలా ఉపయోగించుకోవాలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. డాక్టర్ పి.అయోధ్యరెడ్డి అధ్యక్షతన జరిగిన మరో టెక్నికల్ సెషన్‌లో రామన్నపేట లైబ్రేరియన్ డాక్టర్ సీహెచ్ రవికుమార్.. నేషనల్ డిజిటల్ గ్రంథాలయాలపై మాట్లాడారు. ముగింపు సమావేశంలో నల్లగొండ నాగార్జున డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రమేశ్‌బాబు, గోపాల సుదర్శనం, నాగుల వేణు, ఏవీ శర్మ, హుస్సేన్, రాజ్‌కుమార్, భవానీ, శ్రీనివాస్‌రావు తదితరులు మాట్లాడారు.

రైతులకు మరింత ప్రోత్సాహం

గజ్వేల్‌రూరల్: ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మరింత ప్రోత్సాహం కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఆ శాఖ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. శనివారం నగర పంచాయతీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ శివారులో నూతనంగా నిర్మించిన రైతు కూరగాయల మార్కెట్‌ను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రామలక్ష్మితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్‌లో రైతుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యానశాఖ ద్వారా కూరగాయల రైతుల కోసం 50 ఎకరాల్లో నారుమడులను సాగు చేస్తున్నామన్నారు. వీటి సాగుపై ఈ ప్రాంత రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. పాతూరు గ్రామంలో ఇప్పటికే 150 మంది రైతులను గుర్తించామని, వారిలో ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం, బీసీలకు 80 శాతం, ఇతరులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్, ఇతర పరికరాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట గజ్వేల్ మార్కెట్ కార్యదర్శి వెంకట్‌రాహుల్ ఉన్నారు.

పురుగుల అన్నంతో భోజనం

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో సర్కార్ బడులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుంది ప్రభుత్వం. కానీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల పథకం నీరుగారుతోంది. ఫలితంగా ముక్కి పోయిన.. పురుగుల పట్టిన బియ్యం పాఠశాలకు సరఫరా అవుతున్నాయి.

- ముక్కిపోయిన బియ్యం సరఫరా చేసిన సివిల్‌సప్లై అధికారులు
- దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెలుగుచూసిన ఘటన



బియ్యం సంచులను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి



తుట్టెలు కట్టిన బియ్యంలో పురుగులు

దుబ్బాకరూరల్(దుబ్బాక): బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తుంటారు. ఈక్రమంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక మెనూతో పాటు సన్నబియ్యం సరఫరా చేస్తోంది. అయితే, సివిల్ సప్లై అధికారులు మాత్రం ముక్కిపోయి.. పురుగులు పట్టిన బియ్యాన్ని పాఠశాలలకు అందిస్తున్నారు. తుట్టెలు కట్టి, పురుగులు కనిపించిన బియ్యం శనివారం దుబ్బాక పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనిపించాయి. మధ్యాహ్న భోజనం వండేందుకు బియ్యం తీయగా అందులో తుట్టెలు కట్టి, పురుగులు కనిపించాయి. విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులకు పాఠశాలకు చేరుకున్నారు. బియ్యంలో తుట్టెలు, పురుగులను పరిశీలించి ఉపాధ్యాయులను నిలదీశారు. సివిల్ సప్లై సిబ్బంది పాఠశాలలో బియ్యం వేసినప్పటి నుంచి అందులో పురుగులు వస్తున్నాయని ఉపాధ్యాయులు సమాధానం ఇచ్చారు. అనంతరం మండల విద్యాధికారి వెంకటయ్య పాఠశాలకు చేరుకుని బియ్యాన్ని పరిశీలించారు. తుట్టెలు, పురుగులు ఉన్న బియ్యాన్ని వంటకూడదని సిబ్బందికి సూచించారు. సరుకునే తక్షణమే సివిల్ సప్లై గోదాంకు పంపించాలని ఆదేశాలు జారీచేశారు. ఇదిలా ఉండగా, బియ్యంలో పురుగులు ఉన్నాయని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని విద్యార్థులు తెలిపారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

పురుగులున్న బియ్యాన్ని సరాఫరా చేసిన సివిల్ సప్లై అధికారులపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుల భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో బియ్యాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తుట్టెలు, పురుగులున్న బియ్యం సరఫరా అవుతోందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సైతం పట్టించుకోకపోవడంతో పురుగులున్న అన్నం విద్యార్థులు తినాల్సి వస్తోందని ఆవేదన చెందారు. ఆయన వెంట సంతోశ్, సాయి ఉన్నారు.

కొనలు తుంచితే 'కంది'లో అధిక దిగుబడి

- పత్తి పంటకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి
- ఆత్మ సిద్దిపేట డివిజన్ బీటీఎం భవానీప్రసాద్



యంత్రం ద్వారా కంది పంట కొసలు తుంచుతున్న రైతు

నంగునూరు(సిద్దిపేట): నిప్పింగ్ (కొనలు తుంచడం) ద్వారా కంది పంట కొమ్మల సంఖ్య పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చని ఆత్మ సిద్దిపేట డివిజన్ బీటీఎం భవానీప్రసాద్ రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో శనివారం ముండ్రాయిలో కంది, పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు, అధిక దిగుబడిపై గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పొలాల్లో రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు. అనంతరం భవానీప్రసాద్ మాట్లాడుతూ.. కంది పంటలో కొనలు తెంపడంతో కొమ్మలు పెరిగి పూత ఎక్కువగా రావడంతో కాత బాగా వస్తుందన్నారు. పత్తి పంటలో ఎకరానికి నాలుగు నుంచి ఆరు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయడం ద్వారా పంటకు ఆశించే గులాబీ రంగు కాయతొలుచు పురుగులను నివారించవచ్చని తెలిపారు. బుట్టలకు మగ పురుగులు, ఆడ పురుగులను ఆకర్శించడంతో గుడ్లు పెట్టకుండా నిరోధించవచ్చన్నారు. అనంతరం ఏఓ మోహన్ మాట్లాడుతూ.. పక్షులు స్థావరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవడం ద్వారా లద్దె పురుగుల బెడదను తప్పించవచ్చన్నారు. అలాగే పంట మధ్యలో ఎర పంటలైన బంతి సాగు చేయడం ద్వారా కాయతొలుచు పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని చెప్పారు. పత్తి పంటకు పురుగు ఆశిస్తే లీటర్ నీటిలో క్వినాల్‌పాస్ 2.0 మిల్లీ లీటర్లు లేదా క్లోరిపైరీపాస్ 2.5 మిల్లీ లీటర్లు లేదా ట్రైజోపాస్ 2.0 మిల్లీ లీటర్లు కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

వయోవృద్ధులకు ప్రభుత్వ అండ

జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమాధికారి మోతి



సంగారెడ్డిటౌన్:

వయోవృద్ధులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి సీనియర్ సిటిజన్ కార్డులు వచ్చే నెలలో అందజేస్తామని జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమాధికారి మోతి తెలిపారు. వృద్ధులకు ఇబ్బందులు తలెత్తితే స్థానిక ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్తే న్యాయం జరిగేలా చూస్తారని ఆమె చెప్పారు. రేపు సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా ఆమె తెలిపిన మరిన్ని వివరాలు.. ఆమె మాటల్లోనే...

భారతీయ కుటుంబ వ్యవస్థలో ఒకప్పుడు పెద్దలకు ఎంతో గౌరవం ఉండేంది. కుటుంబ పెద్దలే నిర్ణయాత్మక శక్తులుగా ఉండేవారు. పిల్లలు కూడా పెద్దలకు సేవ చేయడం, వానికి గౌరవించడం బాధ్యతగా భావించేవారు. తమ సంపాదనను సైతం ఇంటి పెద్దకు ఇచ్చి.. వ్యక్తిగత ఆస్తిగా కాకుండా కుటుంబ ఉమ్మడి ఆస్తిగా పరిగణించేవారు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే ముందు పెద్దల సలహాలు పాటించేవారు. అయితే, దశబ్ద కాలంగా సంభవించిన సామాజిక, ఆర్థిక మార్పుల వల్ల ఈ భావనలు క్రమేపి తగ్గాయి. భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తుండటంతో పాటు వలసలు పెరగడం, ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం తదితర పరిణామాల వల్ల పెద్దలతో కుటుంబ సభ్యులకు సాన్నిహిత్యం తగ్గింది. అంతేకాకుండా పిల్లలకు పెద్దల పాధ్యాన్యం తెలియకుండా పోయింది. ఇదే సమయంలో 1947లో 32 ఏళ్లుగా ఉన్న మనిషి సగటు ఆయుష్షు.. 2001 నాటికి 67 ఏళ్లకు పెరిగింది. ఈ కారణాల వల్ల పెద్దవారు నిర్లక్ష్యానికి గురవుతూ వచ్చారు. వయోవృద్ధుల్లో కొందరి పరిస్థితి బాగానే ఉన్నా.. చాలా వృద్ధులు తమ పిల్లల నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురై ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. జీవిత భాగస్వామిని కోల్పోయి.. పిల్లలు లేని వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

వృద్ధుల పోషణ బాధ్యత

సంతానం లేని వయోవృద్ధుల పోషణ బాధ్యత చట్టపరంగా వారి బంధువులపై ఉంటుంది. తల్లిదండ్రుల సంరక్షణ చేపట్టే నియమంపై వారి ఆస్తిని తమ పేర బదలాయించుకొని.. ఆపై నియమాన్ని ఉల్లంఘిస్తే సదరు ఆస్తిని తల్లిదండ్రులు తిరిగి స్వాధీనం చేసుకునే వీలుంది. సెక్షన్–23 ప్రకారం ఈ చట్టం అమలులోకి వచ్చిన తేదీ తర్వాత.. సంరక్షణ బాధ్యత తీసుకునే నియమంతో వృద్ధులకు సంబంధించిన ఆస్తిని బదలాయించిన సందర్భంలో సదరు బంధువులు, లేదా పిల్లలు వారిపై నిర్లక్ష్యం చూపితే.. దానిని మోసం లేదా బలవంతంగా లాక్కొవడం తదితర నేరాల కింద పరిగణించి ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవచ్చు. ఇలాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా న్యాయ సహాయం పొందే వీలుంది.

రేపు సీనియర్ సిటిజన్స్ డే



మెదక్ జిల్లాలోని ట్రిబ్యునల్స్

రెవెన్యూ డివిజనల్ అధికారి, సంగారెడ్డి, ఫోన్: 08455-236405
రెవెన్యూ డివిజనల్ అధికారి, మెదక్, ఫోన్: 08452-221335
రెవెన్యూ డివిజనల్ అధికారి, సిద్దిపేట, ఫోన్: 08457-222888
కలెక్టర్, అప్పిలేట్ ట్రిబ్యునల్, ఫోన్: 08455-276555
సహాయ సంచాలకులు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మెదకర్ జిల్లా, సంగారెడ్డి, ఫోన్: 08455-276859

- సంగారెడ్డిజోన్

బిడ్డలను నవమాసాలు మోసి.. పెంచి పెద్ద చేసిన అనేక మంది తల్లిదండ్రులు చివరకు ఏ తోడూ లేకుండా అనాథల్లా మారుతున్నారు. ఆఖరి క్షణాల్లో ఆసరాగా ఉంటారనుకుంటున్న బిడ్డలు దిక్కులేనివాళ్లను చేస్తుంటే.. ఆ పండుటాకులు విలవిలలాడుతున్నాయి. అయితే, వృద్ధులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలుచేస్తున్న విషయం చాలామందికి తెలియదు. రేపు సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా 'సాక్షి' అందిస్తున్న చట్టాల వివరాలు, ఇతర సమాచారం...

ఊతకర్ర

పెద్దల కోసం ప్రత్యేక చట్టం

సంగారెడ్డిజోన్:

వయోవృద్ధులకు సంరక్షణ కల్పించే ఉద్దేశంతో తల్లిదండ్రుల, వృద్ధులకు అవసరమైన పోషణ కల్పించేందుకు, తత్సంబంధ చర్యలను వేగంగా చేపట్టేందుకు వీలైన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.

చట్టం పేరు: తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, సంక్షేమం చట్టం–2007

ఏఏ రాష్ట్రాలకు వర్తింపు: జమ్మూకశ్మీర్ రాష్ట్రం మినహా దేశంలోని ఉన్నవారికి, విదేశాల్లో నివసించే భారత పౌరులకు వర్తిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో 2008వ సంవత్సరం ఏప్రిల్ 28వ తేదీ నుంచి ఈ చట్టం అమలవుతోంది.

చట్టంలోని అంశాలు: తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, వృద్ధాశ్రమాల స్థాపన, ఆరోగ్య సంరక్షణ, జీవిత.. ఆస్తుల రక్షణ, నేరాలు.

అర్హత: దేశంలో లేదా ఇతర దేశాల్లో నివసించే 60 సంవత్సరాలు పైబడిన భారతీయ పౌరులు అర్హులు.

తల్లిదండ్రులు: తల్లి లేదా తండ్రి, దత్తతు/సవితి తండ్రి లేదా తల్లి, సీనియర్ సిటిజన్స్

పిల్లలు: మైనార్టీ దాటిన కుమారుడు/కుమార్తె, మనుమరాలు/మనుమడు.

బంధువులు: వృద్ధుల ఆస్తిని కలిగి ఉన్నవారు/వారసత్వంగా పొందనున్నవారు బంధువులుగా పిలుస్తారు.

ఇతర సందేహాలకు సమాధానాలు:

1. చట్టంలో పేర్కొన్న ప్రకారం ఆస్తి అంటే ఏమిటి?
జ: ఏ రకమైన ఆస్తి హక్కు అయినా స్థిర లేదా చర, వారసత్వ లేదా స్వార్జిత, గ్రహ్యక, అగ్రహ్యక ఆస్తులు వాటిని ఆశ్రయించి ఉండే హక్కులుంటే ఆస్తి అంటారు.

2. ఈ చట్టం కింద పోషణ ఖర్చును ఎవరు అడగవచ్చు?
జ: సొంత సంపాదనలో తమను తాము పోషించుకోలేని వృద్ధులు/తల్లిదండ్రులు తమ పిల్లలను పోషణ గురించి అడగవచ్చు. సొంత సంపాదనతో తమను తాము పోషించుకోలేని సంతానం లేని వృద్ధులు వారి బంధువులను పోషణ గురించి అడగవచ్చు.

3. ఎంత వరకు ఖర్చులు ఆశించవచ్చు?
జ: పోషణ ఖర్చు అంటే ఆహారం, దుస్తులు, నివాసం, వైద్య సహాయం, చికిత్సలకు అవసరమైన మొత్తం నెలకు రూ.10 వేలకు మించకుండా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మొత్తాన్ని పోషణ నిమిత్తం వృద్ధులకు ఇవ్వాల్సిందిగా ట్రిబ్యునల్ ఆదేశించవచ్చు.

4. పోషణకు అర్హులెవరు?
జ: తమ సంపాదన ద్వారా ఆస్తుల ద్వారా తమను తాము పోషించుకోలేని తల్లిదండ్రులు, అమ్మమ్మ, నాయనమ్మ, తాతలు, వయోవృద్ధులు, పిల్లలు లేదా బంధువులను పోషణ గురించి అడగవచ్చు.

5. వృద్ధుల పోషణ బాధ్యత ఎవరిది?
జ: తల్లిదండ్రులు, సంతానం లేని వయోవృద్ధుల కోసం చట్టం పేర్కొన్న పిల్లలు, బంధువులకు బాధ్యత ఉంటుంది.



6. ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి?
జ: సంబంధిత ట్రిబ్యునల్స్‌కు సంబంధించిన రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా సహాయ సంచాలకులు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో దరఖాస్తు చేసుకోవాలి.

సంగారెడ్డి జిల్లాలో 'ఆసరా' పింఛన్లు

సంగారెడ్డిజోన్: జిల్లావ్యాప్తంగా వయోవృద్ధుల కోటాలో 52,467 మంది ఆసరా పింఛన్‌లు పొందుతున్నారు. వీరికి ప్రతినెలా రూ.1000 చొప్పున ప్రభుత్వం అందజేస్తోంది. జిల్లాలో అత్యధికంగా నారాయణఖేడ్ మండలంలో 3,210 మంది, హత్నూర మండలంలో 2,606 మంది, పుల్కల్ మండలంలో 2,559 మంది, న్యాల్‌కల్ మండలంలో 2,495 మంది, జహీరాబాద్ మండలంలో 2,391 మంది, కోహీర్ మండలంలో 2,237 మంది, కంగ్టి మండలంలో 2,092 మంది, కొండాపూర్ మండలంలో 2,052 మంది, సిర్గాపూర్ మండలంలో 2,029 మంది వృద్ధాప్యం పింఛన్లు పొందుతున్నారు. అత్యల్పంగా అమీన్‌పూర్ మండలంలో 519, రామచంద్రాపురంలో 559, సంగారెడ్డి టౌన్‌లో 821, సంగారెడ్డి మండలంలో 911 మంది చొప్పున పింఛన్లు అందుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని రకాల ఆసరా పింఛన్‌లు 1,34,729 మందికి గాను వృద్ధాప్య పింఛన్‌లు 52,467 మంది తీసుకుంటున్నారు.

సీనియర్ సిటిజన్ కార్డుకు దరఖాస్తు ఇలా..

సంగారెడ్డిజోన్: మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డును జారీ చేస్తున్నారు. 60 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్డు వల్ల బస్సులు, రైళ్లలో ప్రయాణం చేసేటప్పుడు టికెట్ ధరపై 1/3వ వంతు చెల్లించాల్సి ఉంటుంది. సంగారెడ్డిలోని సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని మాతా శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు లభిస్తాయి. వీటిలో దరఖాస్తుదారుడి పేరు, పుట్టిన తేదీ, జెండర్, ఆధార్/రేషన్ కార్డు, డాక్టర్ ధ్రువీకరణపత్రాలతో పాటు రెండు ఫొటోలు జత చేయాలి. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 1,500 మంది సీనియర్ సిటిజన్స్‌గా రిజిస్ట ఉన్నారు.

పోషణ ఖర్చుల దరఖాస్తులో ఏముంటుంది?

చట్టంలోని సెక్షన్4(1) నియమం కింద నమూనా (ఏ)లో ఎవరి నుంచి పోషణ ఖర్చులను కోరుతున్నారో? వారి పేరు, పూర్తి వివరాలు, చిరునామా పేర్కొంటూ సదరు వృద్ధులు లేదా తల్లిదండ్రులు ట్రిబ్యునల్‌కు వ్యావహారిక భాషలో దరఖాస్తు చేసుకోవాలి. ఒకవేళ ఒకరు కంటే ఎక్కువ మంచి పిల్లలు లేదా బంధువులు ఉంటే వారి సంపాదన స్థాయిని అనుసరించి, వారిలో ఒకరు లేదా అందరి నుంచి పోషణ ఖర్చులను కోరవచ్చు. తల్లిదండ్రులు లేదా వృద్ధులు ఎక్కడ జీవిస్తున్నారో? ఆ జిల్లాలో పిల్లలు లేదా బంధువులకు వ్యతిరేకంగా కేసు, లావాదేవీలు ప్రారంభించవచ్చు.

ఈ రకమైన దరఖాస్తు తయారుచేయటం దరఖాస్తుదారుడికి సాధ్యం కానప్పుడు వారి తరపున వారు నియమించిన మరెవరైనా లేదా ఏదైనా స్వచ్ఛంద సంస్థ దరఖాస్తు చేయవచ్చు. లేదా ట్రిబ్యునల్ సుమోటో కేసుగా స్వీకరించవచ్చు.

దరఖాస్తు స్వీకరించిన ట్రిబ్యునల్.. పిల్లలకు నోటీసులు పంపించి, వాదనలు చేపట్టి, సాక్ష్యాలు సేకరించి పోషణ ఖర్చు చెల్లింపునకు ఆదేశిస్తుంది. కేసు పునఃపరిశీలనకు ట్రిబ్యునల్ ఆదేశించవచ్చు లేదా పోషణ ఖర్చుల కోసం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయవచ్చు. సరైన కారణం లేకుండా పిల్లలు లేదా బంధువులు ట్రిబ్యునల్ ఆదేశించినట్టు పోషణ ఖర్చులు ఇవ్వావల్సిన తేదీ నుంచి మూడు నెలల పాటు ఇవ్వకపోతే సదరు వృద్ధులు లేదా తల్లిదండ్రులు తిరిగి ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు. ఈ సందర్భంలో సదరు పిల్లలు లేదా బంధువులకు జరిమానా లేదా నెల రోజులు లేదా ఖర్చులు చెల్లించే కాలం వరకు ఏది తక్కువైతే అన్నిరోజుల శిక్షను ట్రిబ్యునల్ విధిస్తుంది.

సెక్షన్ 24 ప్రకారం వృద్ధుల సంరక్షణ చేపట్టే బాధ్యులెవరైనా అందుకు విరుద్ధంగా, వారిని శాశ్వతంగా వదిలించుకునే ఉద్దేశంతో వృద్ధులను ఏదైనా ప్రదేశంలో వదిలితే సదరు వ్యక్తులకు మూడు నెలల పాటు జైలు లేదా రూ.5 వేల జరిమానా లేదా రెండూ అమలయ్యేలా శిక్ష పడొచ్చు.

సంగారెడ్డి జిల్లాలో ఆరువేల మంది



చిల్వేర చంద్రశేఖర్

సంగారెడ్డిజోన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం 1983లో ఆవిర్భవించిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిల్వేర చంద్రశేఖర్ తెలిపారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో దాదాపు 6000 మంది ఉద్యోగులు సభ్యులుగా ఉన్నారని, సంఘంలో ప్రభుత్వ శాఖలోని అంటెండర్ల మొదలు కొని కార్యదర్శుల వరకు సభ్యులుగా ఉన్నారని ఆయన చెప్పారు. సంగారెడ్డి, నారాయణఖేడ్, పటాన్ చెరు, రామచంద్రాపురం మండలాల్లో విశ్రాంత ఉద్యోగులకు సొంత భవనాలు ఉన్నాయని, త్వరలోనే సంగారెడ్డిలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయ ఆవరణలో 270 గజాల విస్తీర్ణంలో ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో సొంత భవనం నిర్మిస్తామని చెప్పారు.

విశ్రాంత ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు

- 70 సంవత్సరాలు పైబడిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు 10వ పీఆర్సీ సిఫార్సుల మేరకు అదనపు మొత్తం చెల్లించాలి.
- విశ్రాంత ఉద్యోగులకు తెలంగాణ ప్రోత్సాహక(ఇన్‌సెంటివ్) మొత్తాన్ని చెల్లించాలి.
- 10వ పీఆర్సీ బకాయిలను విశ్రాంత ఉద్యోగులకు ఒకటి లేదా రెండు వాయిదాల్లో చెల్లించేలా ఉత్తర్వులు మార్చాలి.
- వెల్‌నెస్ సెంటర్ల సంఖ్య పెంచి, వాటిలో పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించాలి. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలి. ఇన్‌పేషెంట్‌గా ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరేందుకు నిబంధనలు సులభతరం చేయాలి.
- వార్షికాదాయం తక్కువగా ఉండి సొంతిల్లు లేని.. విశ్రాంత ఉద్యోగులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి.
- టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో విశ్రాంత ఉద్యోగులకు 50 శాతం రాయితీ ఇవ్వాలి. సీనియర్ సిటిజన్లకు బస్సుల్లో సీట్ల సంఖ్య పెంచాలి.
- రాజీవ్ స్వగృహ గృహాలను విశ్రాంత ఉద్యోగులకు కూడా కేటాయించాలి. రాష్ట్రంలో ఉన్న పెన్షనర్లలో 90 శాతం మంది టీఎస్‌జీఆర్‌ఈఏ సంఘంలో సభ్యులుగా ఉన్నందున ఈ సంఘానికి ప్రభుత్వం గుర్తింపునివ్వాలి.
- పెన్షన్‌పై ఆదాయపు పన్ను పూర్తిగా మినహాయించాలి.

13 ఏళ్లుగా అ'విశ్రాంత' బోధన



కోట గంగరాములు

హత్నూర(సంగారెడి): పదవీ విరమణ పొంది 13 ఏళ్లు గడిచినా ఆ విశ్రంత ఉపాధ్యాయుడు పేద విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ.. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. హత్నూర మండలం దౌల్తాబాద్‌కు చెందిన కోట గంగరాములు 1968 నవంబర్ 1న ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం వచ్చింది. మొదటిసారి జిన్నారం మండలం శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో విధుల్లో చేరారు. 2004 ఏప్రిల్ 30న ప్రస్తుత మెదక్ జిల్లా చిలప్‌చెడ్ మండలం గంగారం పాఠశాలలో పదవీ విరమణ పొందారు. అయినప్పటికీ 2004లో బోర్పట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచితంగా తెలుగు బోధన ప్రారంభించారు. నాలుగేళ్ల పాటు అక్కడి విద్యార్థులకు చదువులు చెప్పిన తర్వాత.. 2010 సంవత్సరంలో దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడేళ్ల పాటు సేవలు అందించారు. 2013 సంవత్సరంలో కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ప్రారంభం కావడంతో విద్యార్థినులకు ఉచితంగా పాఠాలు బోధిస్తున్నారు. ఇలా 13 సంవత్సరాల పాటు విద్యా బోధనలో కొనసాగుతున్నారు. గంగరాములు సతీమణి లక్ష్మీనర్సమ్మ రెండేళ్ల క్రితం మరణించారు. ఆయనకు సంతానం లేరు. పేద విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి.. ఉదయం నుంచి సాయంత్రం వరకు వారితోనే ఉంటున్నారు. గంగ రాములు గతంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు కూడా అందుకున్నారు.

నిబంధనలతో కూడిన ఆస్తి బదలాయింపు

మరో ముఖ్యమైన అంశం.. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత కాలంలో తల్లిదండ్రుల సంరక్షణ చేపట్టే నియమంపై, వారి ఆస్తిని తమపేర బదలాయించుకొని తర్వాత ఉల్లంఘిస్తే.. సదరు ఆస్తిని తల్లిదండ్రులు తిరిగి స్వాధీనం చేసుకునే వీలుంది. సెక్షన్–23 ప్రకారం ఈ చట్టం అమలులోకి వచ్చిన తేదీ తర్వాత వృద్ధులు లేదా తల్లిదండ్రులు వారి బంధువులు లేదా పిల్లల పేరిట.. వారి సంరక్షణ బాధ్యతను తీసుకునే నియమంతో వారికి సంబంధించిన ఆస్తిని బదలాయించిన సందర్భంలో బంధువులు లేదా పిల్లలు వారిపై నిర్లక్ష్యం చూపితే మోసం లేదా బలవంతంగా లాక్కొవడం తదితర నేరాల కింద పరిగణించి ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు.

ఆరోగ్యంపై అలక్ష్యం వద్దు



డాక్టర్ అనిల్‌కుమార్, అర్బన్ పీహెచ్‌సీ, మార్క్సనగర్, సంగారెడ్డి

సంగారెడ్డిటౌన్: వృద్ధులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డిలోని మార్క్సనగర్ అర్బన్ పీహెచ్‌సీ డాక్టర్ అనిల్‌కుమార్ సూచిస్తున్నారు. వృద్ధాప్యంలో ముఖ్యంగా బీపీ, షుగర్ వచ్చే ప్రమాదం ఉందని, కాబట్టి ముందస్తు జాగ్రత్తలు పాటించాలంటున్నారు. ఆయన తెలిపిన మరిన్ని వివరాలు.. ఆయన మాటల్లోనే...

వయోవృద్ధులు మంచి ఆహారపు అలవాట్లతో పాటు నిత్యం కొంతసేపు వ్యాయామం చేయాలి. డాక్టర్ల సూచనల మేరకు ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవాలి. వయస్సు పైబడుతున్నప్పుడు ఎముకలకు సంబంధించిన ఇబ్బందులు తలెత్తుతాయి. కాల్షియం లోపిస్తే సప్లిమెంట్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ వయస్సులో రక్తనాళాలు బ్లాక్ అవ్వడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా పొగతాగే వారిలో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువ. ఆల్కహాల్ సేవించే వారికి కూడా గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. వయస్సు పైబడిన మహిళల్లో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ సోకే ప్రమాదం ఎక్కువగా ఉంది. వీటిపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే గర్భాశయాన్ని తొలగించుకోవాలి.

'కోనేరు' సేవలు అమూల్యం



కోనేరు చందర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ, సంగారెడ్డి

సంగారెడ్డిటౌన్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో సూపరింటెండెంట్‌గా కోనేరు చందర్ 2011, ఏప్రిల్ వరకు పనిచేశారు. ఆయన విధులు నిర్వహించే సమయంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరదలు రావడంతో ఎంప్లాయీస్ సొసైటీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ఐజ గ్రామానికి వెళ్లి వరద బాధితులకు సేవలు అందించారు. సంగారెడ్డి నుంచి ఒక వ్యాన్‌లో దుస్తులు ఇతర వస్తువులు తీసుకెళ్లి బాధితులకు అందజేశారు. అప్పటి నుంచి కోనేరు చందర్ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూనే.. ఉద్యోగం కొనసాగించారు. రిటైర్మెంట్ తర్వాత ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో చేరి ఇప్పటి వరకు జిల్లా సెక్రెటరీగా సేవలు అందిస్తున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీతో పాటు రోటరీక్లబ్‌లో సభ్యుడిగా చేరి సంగారెడ్డి జిల్లాలో కాకుండా ఉత్తరాంధ్ర, కోస్తా, గుంటూరు తదితర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 65 ఏళ్ల వయస్సులోనూ స్వచ్ఛభారత్, హరితహారం తదితర ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేస్తున్నారు. స్థానిక ఎస్ఎస్‌కే సమాజ్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రెండుసార్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరపున కలెక్టర్ నుంచి అవార్డులు అందుకున్నారు.

శిఖం భూమి కబ్జా

- రికవరీ చేసిన తరువాత తిరిగి కబ్జా
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- శిఖం కాదు, పట్టా భూమి అంటున్న రైతు

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామంలోని పంటలకు సాగు నీరందించే చెరువు శిఖం భూమి కబ్జాకు గురవుతోంది. అక్రమార్కుల దాటికి రోజురోజుకు చెరువు శిఖం భూమి తన ఉనికిని కోల్పోతోంది. మొదట్లో ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... చిలప్‌చెడ్ మండం జగ్గంపేటలోని బట్ల చెరువు శిఖం సర్వే నంబరు 50లో 126.9 ఎకరాలు ఉండాలి. బట్ల చెరువు చుట్టూ గల భూములను సాగు చేస్తున్న కొందరు రైతులు కొద్దికొద్దిగా శిఖం భూమిని ఆక్రమిస్తున్నారు. సుమారు 22.23 ఎకరాల శిఖం భూమిని కబ్జా చేశారు. అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లాక ఈ శిఖం భూమిలో కొన్ని ఏళ్లపాటు పంటలు పండించుకున్నారు. లక్షలాది రూపాయలు గడించారు. అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరించారు. శిఖం భూమిని కబ్జా చేసిన వారిలో స్థానిక నాయకులు ఉన్నారు. దీంతో గ్రామస్తులు లోక్‌అదాలత్‌లో ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగి బట్ల చెరువును తహసీల్దార్, సర్వేయర్‌తో సమగ్రంగా సర్వే చేయించారు. కబ్జాకు గురైన శిఖం భూమిని, అందులో వేసిన 4 బోర్లను సీజ్ చేశారు. చెరువు శిఖం పరిధిలోని భూమి చుట్టూ కందకం తీసి బౌండరీ ఏర్పాటు చేశారు. అక్రమార్కులు రికవరీ చేసిన శిఖం భూమిలో తిరిగి పంటలు సాగు చేస్తున్నారు. సీజ్ చేసిన బోరును కూడా వాడుకుంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులుస్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


రికవరీ చేసిన శిఖం భూమిలో సాగుపనులు


బోరును సీజ్ చేస్తున్న అధికారులు(ఫైల్)

నాది పట్టా భూమి



నాది చెరువు శిఖం భూమి కాదు. పట్టా భూమి. ఆ భూమి 1954 నుంచి మా నాన్న గంగాగౌడ్ పేరు మీద ఉంది. చెరువు శిఖం భూమి సర్వే నంబరు 50లో ఉంది. నా భూమి సర్వే నంబరు 55. నా దగ్గర అన్ని పత్రాలు ఉన్నాయి.

– అనంతరామాగౌడ్, జగ్గంపేట

నక్షా ప్రకారమే సర్వే..



అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలోని బట్ల చెరువు శిఖం భూమిని నక్షా ప్రకారమే సర్వే చేశాం. కబ్జాకు గురైన శికం భూమిని స్వాధీనం చేసుకున్నాం. ఎవరైనా బాధితులుంటే టీపన్ ప్రకారం సర్వే చేసుకుని.. ఆ తరువాత భూమిని సాగు చేసుకోవాలి.

– రవిప్రసాద్, సర్వేయర్

కఠిన చర్యలు తీసుకుంటాం



జగ్గంపేటలో కబ్జాకు గురైన 22.23 ఎకరాల శిఖం భూమిని స్వాధీనం చేసుకున్నాం. కొందరు రైతులు హద్దులు దాటి ఆక్రమణకు పాల్పడుతున్నారని తెలిసింది. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌తో సర్వే చేయించి కఠిన చర్యలు తీసుకుంటాం.

– సాదత్, తహసీల్దార్

వికలాంగుల రిజర్వేషన్ ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేయాలి

ఎన్‌పీఆర్డీ జిల్లా కార్యదర్శి కవిత



హవేళిఘణాపూర్(మెదక్): రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల రిజర్వేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ఎన్‌పీఆర్డీ జిల్లా కార్యదర్శి కవిత డిమాండ్ చేశారు. శనివారం ఆమె స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగ ప్రకటన చేసిన కేసీఆర్ వికలాంగుల కోటాను ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. వికలాంగులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌కు వికలాంగులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే వికలాంగుల రిజర్వేషన్ కోటా ప్రకారమే ఉద్యోగాల భర్తీ చేపట్టాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని విమర్శించారు. అర్హులైన వికలాంగులకు వెంటనే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లతో పాటు ట్రై సైకిళ్లను అందజేయాలన్నారు. లేనిపక్షంలో వికలాంగులతో కలిసి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

వర్షంలో తడిసిన జనం





ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి జనం తడిసి ముద్దైంది. శనివారం జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. మెదక్‌లో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. జనాలు గొడులు, వానకాగితాల చాటున వెళ్లారు. గంటల తరబడి వర్షం కురియడంతో జనం తడిసి పోయారు.

– 'సాక్షి' ఫొటోగ్రాఫర్, మెదక్





పంటలకు ప్రాణం పోసిన వర్షం


పట్టణంలో కురిసిన వర్షానికి జలమయమైన రోడ్లు

మెదక్ జోన్: జిల్లా వ్యాప్తంగా శనివారం కురిసిన వర్షం పంటలకు ప్రాణం పోసిందని రైతులు అంటున్నారు. నెల రోజులుగా వర్షాలు లేకపోవడంతో సాగు చేసిన పంటలు ఎండుముఖం పట్టాయి. పెట్టిన పెట్టుబడులు వస్తాయో? లేదోనని రైతులు ఆవేదన చెందారు. ఈసారి వర్షపాతం సరిగ్గా లేకపోవడతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి బోర్లలో నీటి ఊటలు గణనీయంగా తగ్గాయి. వర్షాధారంగా సాగు చేసిన పంటలు సైతం ఎండుముఖం పట్టాయి. శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కురిసిన వర్షంతో పంటలకు ప్రాణం పోసినట్లు అయ్యింది. మెదక్ పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో వర్షం కురిసింది.

సమస్యలను పరిష్కరించాలి

సెర్ప్ ఉద్యోగుల వినూత్న నిరసన


మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మెదక్‌జోన్: ప్రభుత్వ శాఖల్లో 12 ఏళ్లుగా పని చేస్తున్న తమకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతలేక అనేక అవస్థలు పడుతున్నామని, సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీల, రమాదేవి డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శనివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సాయిరెడ్డి, సునీత, ప్రదీప్, పద్మ, ధనలక్ష్మి, మమత, భారతి, తులసి, శ్వేత, స్వరూప రవి, అరవింద్, రాజు, మల్లేశం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టాలి

- ఇన్‌చార్జి సీడీపీఓ తార


నర్సాపూర్‌లో తల్లిపాల వారోత్సవాల ముగింపు

నర్సాపూర్‌రూరల్ : 'బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టాలి. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా అంగన్‌వాడీ సిబ్బంది పని చేస్తున్నారు' అని నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇన్‌చార్జి అధికారి తార అన్నారు. శనివారం నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించారు. నర్సాపూర్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించామన్నారు. పాలు మరిచే వరకు తల్లిపాలు ఇస్తే బిడ్డ ఆరోగ్యంతో పాటు విరోచనాలు, శ్వాసకోస వ్యాధుల నివారణకు తోడ్పతుందన్నారు. పిల్లలు చుర్గుగా ఉంటారని తెలిపారు. తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారంతో పాటు ఎప్పటికప్పుడు కార్యకర్తలు తల్లిపాలపై అవగాహన కల్పించడంతో శిశుమరణాలు చాలా వరకు తగ్గు ముఖం పట్టాయన్నారు. నర్సాపూర్, కౌడిపల్లి, శివ్వంపేట, తుప్రాన్, మనోహరబాద్ మండలాల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

23న బీఎన్‌ఆర్‌కేఎస్ ఆవిర్భావ దినోత్సవం

తొగుట(దుబ్బాక): ఈ నెల 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో భవన నిర్మాణ కార్మిక సంఘం 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్‌యానియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కృష్ణ తెలిపారు. శనివారం తొగుటలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల నుంచి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. అసంఘటితంగా ఉన్న కార్మికులను ఏకం చేసి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్టు ఆయన వివరించారు. ఆ రోజు మధ్యాహ్నం 12.00 గంటలకు జరిగే సభకు జిల్లాల నుంచి కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

న్యాయం జరిగే వరకు పోరాడుతాం



దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): ప్రభుత్వం తమకు న్యాయం చేసేవరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని వేముల ఘాట్ గ్రామస్తులు స్పష్టం చేశారు. కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 441వ రోజుకు చేరాయి. శనివారం దీక్షలో అడియాల కనకారెడ్డి, ఎన్.స్వామిగౌడ్, పి.రాములు, సీహెచ్.యాదాగౌడ్, డి.బ్రహ్మం, వై.ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించి గ్రామాలను ముంపు బారినుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకున్న వారిపై కేసు నమోదు

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశనికి అనుమతి లేకుండా వచ్చి అడ్డుకున్న సీపీఎం నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు. ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం సమావేశంలోకి వెళ్లి విధులకు ఆటంకం కలించినందుకు వైస్ ఎంపీపీ చల్లా లక్ష్మీనర్సింహా రెడ్డి ఫిర్యాదు మేరకు ఆలేటి యాదగిరి, దొంతిరాజిరెడ్డి, బుచ్చిరెడ్డి, గద్దల మహేందర్, బోయ రవి, పీ.సిద్దులు, సుంకోజ్ లక్ష్మణ్, బేజాడి మల్లారెడ్డి, అల్ల పరిపూర్ణలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పలువురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు

రేబర్తి సర్పంచ్ అందె భూపతిని కులం పేరుతో దూశించారని ఇచ్చిన ఫిర్యాదుపై ఆలేటి యాదగిరి, దొంతి రాజిరెడ్డి, బుచ్చిరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి


వినతి పత్రాన్ని అందజేస్తున్న విద్యార్థి నాయకులు

సిద్దిపేటఅర్బన్: సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. గెస్ట్ ఫ్యాకల్టీ బోధన కాకుండా రెగ్యులర్ అధ్యాపకులచే విద్యబోధన చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల సోకే ప్రమాదం ఉందని హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలన్నారు. పలు హాస్టళ్లలో వార్డెన్‌లు ఉండడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు డీఆర్ఓ చంద్రశేఖర్‌కు సమస్యలను పరిష్కారించాలని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, భరత్, కార్తీక్, ఆకాశ్, శ్రీకర్, ప్రణయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కురిసిన వర్షం..రైతన్న హర్షం


సిద్దిపేటలో కురుస్తున్న ముసురు





- రోజంతా జల్లులు
- రైతన్నకు ఊరట
- ఏకదాటి వానతో తడిసి ముద్దయిన సిద్దిపేట

సిద్దిపేట జోన్ :

శనివారం తెల్లవారు జాము నుంచి కురిసిన ముసుర్లతో జిల్లా తడిసి ముద్దయింది, దీంతో రైతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత మాసం రోజులుగా వర్షపు చాయలు లేక ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం కురుస్తున్న ముసుర్లు కొంత ఊరటను కలిగించాయి. జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ముఖ్యంగా సిద్దిపేట పట్టణంలో సుమారు 12 గంటల పాటు ఎడతెరిపి లేకుండా జల్లులతో కూడిన వర్షంతో పట్టణమంతా జలమయంగా మారింది. ఎకదాటిగా కురిసిన ముసు ర్లు పట్టణ ప్రజలను ఒకింత అసౌకర్యానికి గురి చేసినప్పటికీ చాలా రోజుల తర్వాత జల్లులు కురువడం పట్టణ ప్రజలు కూడా ఆనందించారు.

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ ఉమ్మడి మండలంలో ఉదయం నుంచి వర్షం కురువడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వరి నాట్లు పూర్తి చేయాల్సిన రైతులు వర్షాలు కురువక, వ్యవసాయ బావుల్లో నీళ్ల లేక రైతులు వెనుకంజ వేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతుల్లో ఉత్సాహం నింపుతున్నాయి. ముదిరిన వరి నార్లను సైతం నాటు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. మరో వారం రోజుల వరకు వరి నాట్లు వేసుకోనేందుకు అవకాశం ఉండటంతో రైతులు బీడు వారిన భూములను దున్ని నాటుకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు అక్కన్నపేట మండలంలో 3,517, హుస్నాబాద్‌లో 2,252 ఎకరాల్లో వరి నాట్లు వేయగా అక్కన్నపేటలో 400, హుస్నాబాద్‌లో 300 ఎకరాల్లో నాట్లు వేసేందుకు రైతులు సాగు పనులు కొనసాగిస్తున్నారు. వారం రోజుల వరకు వరి నారు కోసలు తుంచి నాటు వేసుకోవచ్చని వ్యవసాయ అధికారి నాగరాజు రైతులకు సూచనలు ఇస్తున్నారు.

రైతలకు ఇబ్బంది కలిగించొద్దు

జాయింట్ కలెక్టర్ పద్మాకర్

సిద్దిపేట జోన్ : రోజంతా ముసుర్లతో కూడిన వర్షం వల్ల రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ పద్మాకర్ అధికారులను ఆదేశించారు. సిద్దిపేటలోని రైతు బజారును శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాల వల్ల రైతు బజారులో ఏర్పడిన గుంతలు వెంటనే పూడ్చివేయాలని ఆదేశించారు. జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారిని పిలిచి అన్నీ కాంటాలకు సీల్, స్టాంపింగ్ వేసి మూడు రోజుల్లోగా నివేదిక అందజేయాలని ఆదేశించారు. రైతు బజారులో ఎలక్ట్రానిక్ తూకం మిషన్‌లను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగు నీరు వసతిని మెరుగు పరుచాలని, ప్రతి రైతుకు గుర్తింపు కార్డును జారీ చేయాలని ఈఓను ఆదేశించారు. రైతు బజారులో ధరలు నిర్ణయించే ముందు రైతులతో సంప్రదించి నిబంధనల మేరకు రేట్లు నిర్ణయించాలని సూచించారు. అనంతరం వినియోగదారులు, రైతులతో జేసీ మాట్లాడారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న రైతు బజారు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పరమేశం, మార్కెటింగ్ శాఖ ఏఈ ఆకుల మహేందర్, ఎస్టేట్ అధికారి ప్రభాకర్‌లు పాల్గొన్నారు.


నూతన రైతు బజారు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జేసీ

ఒంటికాలిపై నిలబడి నిరసన


ఒంటికాలిపై నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

సిద్దిపేటఅర్బన్: సమస్యల పరిష్కారానికై గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉద్యోగుల కలెక్టరేట్ ఎదుట ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. వీరు చేస్తున్న దీక్ష శనివారానికి నాలుగో రోజుకు చేరింది. అకౌంటెట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు గత 12 సంవత్సరాలుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలను తీసుకుంటున్నామని వాపోయారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జ్యోతి, బాస్కర్, బాలనారాయణ పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలి

సిద్దిపేటజోన్ : నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేదుకు పనులను వేగవంతం చేయాలని జిల్లా అధికారులకు జేసీ పద్మాకర్ సూచించారు. శనివారం జిల్లా అధికారులతో ఈ మేరకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈపాస్ ద్వారా అందరూ డీలర్లు ఈనెల 25లోపు సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఇప్పటి వరకు 1.92లక్షల మందికి పంపిణీ జరిగిందన్నారు. మిగితా 92వేల మందికి త్వరలోనే పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి దీపం పథకం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓలు ముత్యంరెడ్డి, శంకర్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి) 11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
నటరాజ్ 70.ఎం.ఎం 11.00,2.00,6.00,9.00

లై: సితార

జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం. (సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి



పెరట్లో పూల సొబగులు

సంగారెడ్డిలోని ఒక ఇంటి ఆవరణలో పెంచిన మొక్కలకు రంగురంగుల పూలు పూశాయి. ఈ పువ్వులు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.
-కొండాపూర్(సంగారెడ్డి)

నాటిన మొక్కలను సంరక్షించాలి

సదాశివపేట(సంగారెడ్డి): నాటిన మొక్కలను సంరక్షించి చెట్లుగా పెంచినప్పుడే హరితహారం కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు, మూడో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ పరిధిలోని వెంకటాపూర్ రోడ్డులోగల పట్టణ పద్మశాలి శ్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆకుపచ్చని అవరణ కోసం, పసిడి పచ్చని తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు, ఆడవి సంపదను త్వరితగతిన పోషించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. ప్రతిష్టాత్మంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఛాలెంజ్‌గా తీసుకుని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు, పట్టణ పరిధిలోని ప్రతి శ్మశాన వాటికల్లో ఆయా వర్గాల ప్రజలు సామూహికంగా మొక్కలు నాటి ఆకుపచ్చగా తయారు చేయాలన్నారు, కార్యక్రమంలో



మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

మున్సిపల్ చైర్‌పర్సన్ పట్నం విజయలక్ష్మి, వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కమిషనర్ ఇస్మాక్‌అబ్‌ఖాన్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్‌ఐ వీరేశం, చేనేత సహకారం సంఘం పట్టణ అధ్యక్షుడు చింతా గోపాల్, బీసీ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ పట్నం సుభాష్, పాతకేరి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు చిలువరి రవి,, ఉపాధ్యక్షుడు జనార్ధన్, కార్యదర్శి కొంగరి ప్రభు పాల్గొన్నారు.

Zone Guide

నేడు లక్ష బిల్వార్చన

సంగారెడ్డి జోన్: సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా గల వీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో అఖండ లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు మరెల్లి అడివప్ప, ప్రధాన కార్యదర్శి శివరాజ్ పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేడు 'చలో శంషాబాద్'

కొండాపూర్(సంగారెడ్డి): 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉపాధ్యాయ, ఉద్యోగులకు సీపీఎస్ శాపంగా మారిందని టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటకం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్‌తో ఈ నెల 20న శంషాబాద్‌లో మహార్యాలీతో పాటు సమరశంఖం సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంగారెడ్డి క్రైం: గురుకుల వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సంగారెడ్డిలో ఆర్‌సీఓ కార్యాలయం ముందు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో గురుకుల వసతి గృహాల్లో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. ఽ ఇప్పటికైనా అధికారులు విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలనీ లేని పక్షంలో సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

న్యూస్ బాక్స్

క్రీడాకారుల ఎంపిక



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని గిర్మాపూర్‌లోని గురుకుల పాఠశాలలో శనివారం అండర్ 14, 17 పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెట్‌లకు సంబంధించి 450 మంది పాల్గొనగా 160 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు పీఈటీలు ప్రసన్న, కవిత, రాంచెంద్రం, జనార్ధన్, రాజుగౌడ్, రహీంలు తెలిపారు.

ఆలయ వార్షికోత్సవం



సదాశివపేట: పట్టణంలోని కోహిర్ బేస్‌లో గల కాశీ విశ్వేశ్వర శివాలయం ఏడో వార్షికోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం పూజారి మహేశ్ స్వామి ఆధ్వర్యంలో గణపతి, గిరి, నవగ్రహాల పూజలు నిర్వహించారు, రుద్రాభిషేకం మొదలైనవి నిర్వహించారు.

స్వామిగౌడ్ ప్రత్యేక పూజలు

సంగారెడ్డి రూరల్: మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్ పేట పరిధిలోని హనుమాన్‌గడ్డలోని హనుమాన్ ఆలయంలో శని త్రయోదశిని పురస్కరించుకొని నిర్వహించిన పూజల్లో శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అశోక్, చిల్వేరి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంసింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించాలి

సదాశివపేట: గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాల గురించి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని ఎన్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధికారి డా. సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు, శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో యువత కోసం స్వచ్ఛత అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ తాడేపల్లి పతంజలి, ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌స్ట్రక్టర్ రవితేజ, ప్రోగ్రాం అధికారులు జగదీశ్వర్, లచ్చయ్య, అధ్యాపకులు సురేందర్‌రెడ్డి, జ్యోతి, శరవయ్య, రియాజ్, మాధవి, మంజుల, గంగాధర్‌లున్నారు.

శని త్రయోదశి పూజలు

సంగారెడ్డి రూరల్:కంది మండల పరిధిలోని ఎర్దనూర్ శివారులోని శనీశ్వర ఆలయంలో శనిత్రయోదశిని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు శనిదేవునికి జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, అలంకరణం, తైలాభిషేకం, మహాపూజ, హవనం,మహా మంగళ హారతి నిర్వహించారు.ఆలయ పీఠాధిపతిఠాకూర్ సూర్యప్రతాప్‌సింగ్ స్వామిజీ, సుధీర్‌సింగ్, సునీల్‌సింగ్, శక్తిసింగ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యల్లో పాల్గొన్నారు.

లాకౌట్ ఉపసంహరించుకోవాలి

సంగారెడ్డి క్రైం: పట్టణ శివారులో గల ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ పరిశ్రమ లాకౌట్ నిర్ణయాన్ని యాజమాన్యం విరమించుకోవాలనీ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ ప్రియదర్శిని పరిశ్రమల్లో 30 ఏళ్ల నుండి 2 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. యాజమాన్యం వివిధ కారణాలతో మూసేయాలని చూడడం సమంజసం కాదన్నారు.దీంతో 2 వేల మంది కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం లాకౌట్ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

సంగారెడ్డి జోన్:జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో పుష్కరకాలంగా పని చేస్తున్న ఉద్యోగ భద్రత లేదని, సెర్ఫ్ హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని మండల సమాఖ్య అకౌంటెట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం సభ్యులు శనివారం శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కనీసవేతనం రూ. 18,500 ప్రతి నెల సెర్ఫ్ నుండి అందించాలని, ఆరోగ్య భద్రత, బీమా కల్పించాలని, ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. చైర్మన్‌ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కవిత, శోభన్, పద్మ, మహేష్, కల్పన, మంజుల ఉన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: చీడపీడల నివారణ





ఏవీజీకే ప్రసాద్
వ్యవసాయాధికారి

ప్రశ్న: పత్తిపంటకు ఏఏ చీడపీడలు సోకుతాయి?

జవాబు: పత్తిపంటకు ముఖ్యంగా రసం పీల్చు పురుగు, గులాబిరంగు పురుగు, ఎర్రనల్లి, తెల్లదోమ, పచ్చదోమ తదితర చీడపీడలు సోకుతాయి.

ప్రశ్న: చీడపీడల నివారణకు ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి?

జవాబు: పత్తి మొక్కలపై వేప నూనెను 10 రోజులకు ఒకసారి స్ప్రే చేయడం వల్ల ఏ పురుగు మొక్కను ఆశించదు.నత్రజని ఎరువులు తక్కువ మోతాదులో వాడాలి.ముఖ్యంగా కలుపు నివారణ సకాలంలో చేపట్టి పంట పొలాలను శుభ్రంగా ఉంచాలి

ప్రశ్న: పంటకు ఏవైనా చీడపీడలు సోకితే ఎలాంటి మందులు పిచికారీ చేయాలి?

జవాబు: మొక్కలకు ఏవైనా చీడపీడలు సోకితే మోనోక్రోటోపాస్ 2 మిల్లీ , లీటరు నీటిలో కలిపి లేదా ఎసిపేట్ 2 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి

ప్రశ్న: పత్తి పొలాల్లో వర్షపు నీరు నిలిస్తే పంట దెబ్బతింటుందా?

జవాబు: పత్తి పొలాల్లో నీరు నిలిచినట్లయితే లోతు కాలవలు తీసి నీటిని బయటకు పంపాలి.పొలాల్లో నీరు నిల్వ వుంటే మొక్కల వేర్లు మురిగిపోయి ఎండి పోతాయి

-సంగారెడ్డి రూరల్

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక
2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు
3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)
4. 'ఎద్దులతో భూమిని దున్నదాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు
5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)
6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు
7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్
8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ
9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బదౌని
4) ఖాఫీఖాన్
10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి
11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని
12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతూహల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే
13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి
14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ
15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) తుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ
16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని
17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్
18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి
19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు
20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే
21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి
22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్
23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్
24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు
25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక
26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు
27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)
28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిశ్రుడు 4) నాథముని
29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే
30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్
31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్
32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు
33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు
34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్
35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు
36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ
37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగోళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే
38. పండిట్ జస్‌రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం
39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం
40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)
41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది
42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు
43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా
44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య
45. సరైన జత ఏది?
1) భైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే
46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో
47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు
48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం
49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు
50. అశ్వమేథ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమత్ 2) చరమ
3) దద్రిక 4) అధివన
51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ
52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు
53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్
54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇగ్నేషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్
55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో ..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్తూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం
56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి
57. ఎన్‌టీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస
58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా
59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే
60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబర స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March
b) March, April
c) April, May
d) January, February
e) None of these






9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
$156 + ? + 26 = 252$
$? = 70$ ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$ ***Ans: a***

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore ? = 8-5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
$8 \times 86 = ? + 181$
$688 = 181 + ?$
$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:
$= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
= 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250 ***Ans: c***


12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
$\cong 32\%$ ***Ans: a***

14. Required average
$= \frac{200+250+100+350+400+500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***


17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

21.



Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels $2 \times 40 = 80$ km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



అంకెలు కలపండి.. రంగులు వేయండి



కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

23న నారాయణఖేడ్‌లో ఏర్పాట్లు • కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్

సంగారెడ్డిజోన్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఈ నెల 23న నారాయణఖేడ్‌లో జరగనున్న జిల్లా స్థాయి ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ కార్యాలయంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ, ప్రాజెక్టు నిర్మాణంతో జిల్లాలో సాగులోకి వచ్చే ఆయకట్టు అంశాలపై నీటి పారుదల , వ్యవసాయ, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాకు రానున్నాయనీ ప్రజలకు తెలియజేయాలన్నారు. అందుకోసం ముందస్తుగా గ్రామాల్లో టాంటాంల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని నారాయణఖేడ్, అందోల్, సంగారెడ్డి, నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులను ప్రజాభిప్రాయ సేకరణకు విధిగా ఆహ్వానించాలన్నారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ బృంద సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని 11 మండలాల్లో సుమారు 1.86 లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు. ఈ సమిక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ జాయింట్ వాసం వెంకటేశ్వర్లు, నారాయణఖేడ్, సంగారెడ్డి ఆర్డీఓలు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నీటి పారుదలశాఖ డీఈ శ్రీనివాస్, మిషన్‌భగీరథ, వ్యవసాయ శాఖల అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఇంద్రగిరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఒక ఫొటో వేల పదాలకు సమానం

- శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్
- కలెక్టరేట్‌లో వరల్డ్ ఫొటోగ్రఫీ డే



సమావేశంలో మాట్లాడుతున్న స్వామిగౌడ్

సంగారెడ్డిజోన్ : ఒక ఫొటో వేల పదాల కథనాన్ని తెలియజేస్తుందని శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరల్డ్ ఫొటోగ్రఫీడే సందర్భంగా జిల్లా ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఫొటోగ్రాఫర్ల అందరికి శుభాకాంక్షలను తెలిపారు . ఛాయా చిత్రస వృత్తి గౌరవప్రదమైనదని, వృత్తిని గౌరవించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా, స్మార్ట్ ఫోన్‌లు అందుబాటులోకి వచ్చిన ఫొటోలకు విలువ అలాగే ఉంటుందన్నారు. ఫొటోగ్రాఫర్లందరూ కలిసికట్టుగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. నిరక్షరాస్యులు కూడా ఒక చిత్రాన్ని చూసి అర్థం చేసుకుంటారని జిల్లా జాయింట్ కలెక్టర్ వాసం వేంకటేశ్వర్లు అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంతో అందరూ సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఎదిగారన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మట్లాడుతూ ఈ వృత్తి ఎంతో గొప్పదని కొనియాడారు. అందకు మందు వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫొటోగ్రాఫర్లు తీసిన ఫొటోల ఎగ్జిబిషన్‌ను స్వామిగౌడ్ ప్రారంభించారు. అనంతరం ఫొటోగ్రాఫర్‌లకు మెమెంటో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్, సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, డీర్వో రఘురాంశర్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రూ.10వేల కోట్లతో ఆర్అండ్‌బీ పనులు

- రోడ్లు, వంతెనల నాణ్యతపై రాజీలేదు
- క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ చందూలాల్



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఈ చందూలాల్

నారాయణఖేడ్: రాష్ట్ర వ్యాప్తంగా రూ.10వేల కోట్ల ఆర్ అండ్‌బీ పనులకు టెండ్లు పూర్తయి పనులు నడుస్తున్నట్లు ఆర్అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ, 16 జిల్లాల ఇన్‌చార్జి ఎస్ఈ చందూలాల్ తెలిపారు. నారాయణఖేడ్– దెగుల్‌వాడీ రహదారి విస్తరణ, నిర్మాణం పనులను ఎస్ఈ శనివారం పరిశీలించారు. అనంతరం ఖేడ్ ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.17వేల కోట్ల పనులకు సంబంధించి రెండున్నర ఏళ్లలో మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు. పలు చోట్ల క్వాలిటీలో తేడాలు రావడంతో ఆ కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు రద్దుచేయడం, పనులు నిలిపివేయడం చేశామని అన్నారు.వారు పరిశీలించడంతోపాటు పనులపై ల్యాబ్ ద్వారా రిపోర్టులు తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్– దెగుల్‌వాడీ రహదారి నాణ్యత విషయంలో ఎస్ఈ సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సంజీవన్‌రావుపేట గ్రామ సమీపంలోని వంతెన పనుల్లో నాణ్యత లోపించడం, స్థానికంగా లభిస్తున్న ఇసుక వాడుతున్న విషయంలో పరిశీలించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ విలేకరుల సమావేశంలో ఈఈ రమేశ్, వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈఈలు శ్రీనివాస్, శంకర్, ఏఈలు రాములు, అంజయ్య, శశాంక్, శైలజ, వినోద్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

సంగారెడ్డిక్రైం : చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని నల్లగొండ జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం సత్యనారాయణ అన్నారు. శనివారం సంగారెడ్డిలో జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు , న్యాయవాదులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టంలో వచ్చిన నూతన సవరణల గురించి అవగాహన అవసరమన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం గురించి పోలీస్ అధికారులు అడిగిన సందేహాలకు సమాధానాలు తెలిపారు. అదే విధంగా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శివరాంప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శ్రీనివాప్‌రెడ్డి పలు అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతన్న ,సీతారాం, యాదగిరిరాజు, నల్లమల రవి ,డీఆర్‌సీబీ ఇన్‌చార్జి సీఐ సంజయ్‌కుమార్, పోలీస్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలి

జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొండాపూర్(సంగారెడ్డి) : ఈ నెల 24 వరకు అన్ని పాఠశాలల యజమాన్యాలు, విద్యార్థుల వివరాలను చైల్డ్‌ఇన్‌ఫో వెబ్‌సైట్‌లో వంద శాతం ఆధార్ నమోదుతో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం సంగారెడ్డిలోని జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు, మండల విద్యాధికారులకు, డాటా, కంప్యూటర్ ఆపరేటర్‌లు, సీఆర్‌పీలు, ఎంఐఎస్‌లకు, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల ఆధార్ నమోదు చేస్తున్న ఆపరేటర్లకు ఒక ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వివరాలు, ఆధార్‌ను చైల్డ్ ఇన్‌ఫో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. సంబంధిత వెబ్‌సైట్‌లో విద్యార్థుల ఆధార్ నంబర్‌తో నమోదు వివరాలు పూర్తిచేయని పాఠశాలలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గడువు తేదీలోగా అన్ని పాఠశాలల యాజామాన్యాలు తమ విద్యార్థుల పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రఘురాంశర్మ, జిల్లా విద్యాధికారి విజయకుమారి, ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ వాసం వెంకటేశ్వర్లు



జహీరాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో మున్సిపల్ కార్మికులు చెత్తను పారబోస్తున్నారు. చెత్త పేరుకుపోయి పారిశుద్ధ్య సమస్య నెలకొంది. దీంతో పందులు, పశువులు సంచరిస్తున్నాయి. ఈగలు, దోమలు వృద్ధి చెంది కూరగాయలపై వాలుతున్నాయి. ఇది ప్రజల ఆరోగ్యానికే ప్రమాదం. జనవాసాల్లో ఉన్న మార్కెట్‌లో చెత్తను డంప్ చేయకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

క్రీడలకు ప్రోత్సాహం ఏదీ?



వాగును తలపిస్తున్న బర్దీపూర్ పాఠశాల ఆవరణ (ఫైల్)



మోడల్ స్కూల్లో ఖోఖో ఆడుతున్న విద్యార్థులు(ఫైల్)

- పాఠశాలల్లో ఆటస్థలాలు కరువు
- పీఈటీలు ఉండరు
- క్రీడాసక్తిని పట్టించుకోని అధికారులు
- విద్యార్థులకు ఇబ్బందులు

ఝరాసంగం(జహీరాబాద్): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పదే పదే సమావేశాల్లో చెబుతున్నా.....ఆటలను ఆడించే క్రీడా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీకి నోచుకోవటం లేదు. పాఠశాల స్థాయిలో క్రీడల నిర్వహణకు ఆసక్తి చూపటం లేదు. దీంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటల పోటీల నిర్వహణలో విద్యార్థులకు ఆసక్తి ఉన్నా ప్రోత్సాహం కరువైంది. పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు తగిన వసతులు లేవు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహాన్ని అందించే విషయంలో నిర్లక్ష్యం వీడటం లేదు.

పాఠశాలల్లో పీఈటీల కొరత

మండలంలో 6ఉన్నత పాఠశాలలు, 1మోడల్ స్కూల్, 1కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు, 35 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. అందులో ఝరాసంగం, కుప్పానగర్ పాఠశాలల్లో మాత్రమే విద్యార్థులకు ఆటలు ఆడించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులు ఉన్నారు. మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నారు. మిగతా పాఠశాలల్లో పీఈటీలు లేరు. మరికొన్ని పాఠశాలలో ఆటలు ఆడుకునేందుకు సరైన విధంగా స్థలం లేకపోవడంతో విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని బర్దీపూర్, సిద్దాపూర్, బొప్పన్‌పల్లి, జీర్లపల్లి, మాచ్నూర్ తదితర పాఠశాలల్లో వర్షం కురిసినప్పుడు చిత్తడిగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బర్దీపూర్ పాఠశాలలో వర్షం కురిస్తే పాఠశాల ఆవరణ అంతా వాగును తలపిస్తోంది. దీంతో విద్యార్థులు ఆటలు ఆడలేక తరగతి గదులకే పరిమితమవుతున్నారు.

క్రీడలపై తగ్గుతున్న ఆసక్తి

ప్రభుత్వ పాఠశాలల్లో సరైన క్రీడామైదానాలు లేకపోవడంతో విద్యార్థులు ఆటలను ఆడలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో మండల స్థాయిల్లో నిర్వహించే ఆటల్లో ప్రేక్షకులుగానే మిగిలిపోతున్నారు. పాఠశాల ప్రారంభంలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని చెబుతున్నా ఆచరణలో మాత్రం ఆమడదూరంలో ఉంటుందని పలువురు విద్యావేత్తలు ఆరోపిస్తున్నారు. దీంతో పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి రోజురోజుకూ తగ్గిపోతుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం తగిన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలల్లో పీఈటీలను నియమించి, విద్యార్థులకు క్రీడల్లో రాణించే అవకాశాలు కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

సాంకేతిక లోపంతో నిలిచిన రిజిస్ట్రేషన్ పనులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సాంకేతిక లోపం కారణంగా కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఆన్‌లైన్ సమస్యతలెత్తడంతో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ ఆగిపోయింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆన్‌లైన్ పనిచేయడంలేదు. శనివారం ఆన్‌లైన్ సేవలు ప్రారంభమవుతాయని ఆశించినా లాభం లేకుండా పోయింది. దీంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు సాయంత్రం వరకు ఎదురు చూసి వెళ్లిపోయారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నుంచి ఆన్‌లైన్ పనిచేయడంలేదని తెలిసింది. ఈ మేరకు సబ్‌రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ ఉన్నత అధికారులతో మాట్లాడారు. కానీ ఆన్‌లైన్ పనులను పునరుద్ధరించలేదు.

మహాత్ముడికి మహిళా సంఘాల నివాళి



మహాత్ముడికి నివాళి అర్పిస్తున్న మహిళలు

జహీరాబాద్ టౌన్: క్విట్ ఇండియా ఉద్యమం 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో శనివారం సంఘాల మహిళలు మహాత్ముడికి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకు ముందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంఘాల మహిళలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి తరువాత మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంఘాల్లో మహిళలు సభ్యులుగా చేరాలని, జీవనోపాధికి బాటలు వేసుకోవాలన్నారు. సంఘాల్లో చేరిన వారికి ఆర్థికంగా సహాయం అందిస్తామని, వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. 2022 నాటికి పేదరిక నిర్మూలన కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ స్వర్ణలత, ఏడీఎంసీ భారతి, డీఈఈ శ్రీధర్‌రెడ్డి, మేనేజర్ తేజారెడ్డి, టీపీఓ భాస్కర్, ఆర్డీ ప్రభాకర్, కౌన్సిలర్లు మోతిరాం, జాహంగీర్, తహెరాబేగం, టీఎల్ఎఫ్ పద్మ, సీఓ అనితలు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

'నవచైతన్య' ఫ్రెషర్స్‌డేలో ఆటపాటలు అదుర్స్



జహీరాబాద్ టౌన్: పట్టణంలోని నవచైతన్య జూనియర్ కళాశాలలో శనివారం పెషర్స్‌డే నిర్వహించారు. సీనియర్స్ జూనియర్స్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహీరాబాద్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపకులు పాండురంగం, కేతన్, గోపాల్‌రెడ్డి, సంగన్న, శేఖర్, రవీందర్, శివకుమార్, రాంప్రసాద్, శ్రీనివాస్, లింబాజీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి.

హుగ్గెల్లిలో టీటీఎఫ్ సభ్యత్వ నమోదు

జహీరాబాద్ టౌన్: మండలంలోని హుగ్గెల్లి ప్రభుత్వ పాఠశాలలో టీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం యూనియన్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా టీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్లు రాంతీర్థం నర్సింలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు టీటీఎఫ్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. సమస్యలను పరిష్కరించే సమయంలో ఉద్యమాలకు సైతం ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలన్నారు. టీటీఎఫ్ సభ్యత్వ నమోదుకు ఉపాధ్యాయుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇర్షాద్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్రం, మండల అధ్యక్షుడు సంజీవ్‌కుమార్, ఉపాధ్యాయులు రుక్మొద్దీన్, రవికాంత్, కిష్టయ్య, వెంకయ్య, చంద్రశేఖర్, అమృతలు పాల్గొన్నారు.

ఎంఆర్ సరళిని పరిశీలించిన కోఆర్డినేటర్



వ్యాక్సిన్ సరళిని పరిశీలిస్తున్న రాజు

కోహీర్(జహీరాబాద్): జిల్లా కోఆర్డినేటర్(డీఎంఅండ్‌హెచ్ఓ) ఎం రాజు శనివారం కోహీర్ మండలంలో పర్యటించారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సినేషన్ సరళిని పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థుల పూర్తి సంఖ్య, హాజరైన విద్యార్థుల సంఖ్య , ఎంఆర్ వ్యాక్సిన్ వేసుకొన్న విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకొన్నారు. ఇటీవల నిర్వహించిన నట్టల నివారణ మాత్రల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకొన్నారు. చిన్నారుల ఆరోగ్యం కోసం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు.

లోకల్ వాయిస్

ఏటీఎం.. అవుటాఫ్ సర్వీస్



జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ఏటీఎంలలో నగదు నిల్వలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడుగడుగునా ఏటీఎంలు ఉన్నా ఒక్క దానిలో డబ్బు ఉండడంలేదు. ఎక్కడ చూసిన అవుటాఫ్ సర్వీస్ బోర్డులు కనిపిస్తున్నాయి. డబ్బులు అవసరం ఉన్న వారు ఏటీఎంల చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని ఏటీఎం కేంద్రాలైతే మూసి ఉంటున్నాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఏటీఎంలలో నగదు నిల్వలు ఉంచాలి.

–జగదీష్, జహీరాబాద్



వెండితెర



ఫిదా: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి–2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
నేనే రాజు నేనే మంత్రి:
సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
జయ జానికి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



మండలంలోని అతిపెద్ద గ్రామమైన ఎల్గోయి నడిబొడ్డున విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ఎల్గోయి గ్రామం ప్రధాన కూడలి వద్ద దీన్ని ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ల పక్కన నిత్యం వాహనాలు నిలిచి ఉంటాయి. తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదం పొంచి ఉంది. ప్రమాదంతో కూడిన ట్రాన్స్‌ఫార్మర్లకు ఎలాంటి కంచె ఏర్పాటు చేయలేదు. సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించుకొని ట్రాన్స్‌ఫార్మర్లను ఇక్కడి నుంచి మరోచోటుకు మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– ఝరాసంగం రూరల్, (జహీరాబాద్)

బర్దిపూర్‌లో ఆటోమేటివ్ విద్యుత్ కాంతులు

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో ఆటోమేటీవ్ విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్నాయి. గ్రామ సర్పంచ్ కోట జ్యోతివేణుగోపాల్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు ఉన్న బల్బులకు ఫొటోసెల్ సెన్సార్ ద్వారా కనెక్షన్ ఇచ్చారు. దీంతో ఎవరి సహాయం లేకుండా పగలు ఆఫ్ అయి, రాత్రి సమయాల్లో ఆన్ అవుతాయి. గ్రామంలోని ప్రధాన చౌరస్తాల వద్ద 5బల్బులకు ఒక సెన్సార్‌ను ఏర్పాటు చేశారు. ఒక సెన్సార్ 1000 వాట్ల విద్యుత్ శక్తిని కంట్రోలింగ్ చేస్తుంది. రూ.25వేల ఖర్చుతో వీటిని ఏర్పాటు చేశారు. ఈ విధంగా గ్రామంలోని ప్రధానంగా ఉన్న 5 చోట్లలో ఏర్పాటు చేశారు. ఈ విధంగా ఏర్పాటు చేయటం ద్వారా గ్రామ పంచాయతీ వచ్చే కరెంటు బిల్లు ఆదా చేసుకోవచ్చని సర్పంచ్ తెలిపారు.

చెక్‌డ్యాం మరమ్మతులు చేపట్టాలి

ఝరాసంగం రూరల్, (జహీరాబాద్): మండల పరిధిలోని కమాల్‌పల్లి గ్రామ శివారులో ఉన్న చెక్‌డ్యాంను మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. 10 సంవత్సరాల క్రితం కమాల్‌పల్లి శివారులో చెక్‌డ్యాం నిర్మించారు. చెక్‌డ్యాంలో పుష్కలంగా నీరు నిల్వ ఉండడంతో చుట్టు పక్కల బోర్లు, బావుల్లో నీరు పుష్కలంగా ఉండేవి. అయితే గుర్తు తెలియని వ్యక్తులు చెక్‌డ్యాంలో నీరు నిల్వ ఉండకుండా పగుల గొట్టడంతో నీరు నిల్వలేక పరిసరాల్లో భూగర్భ జలాలు ఉండడం లేదని స్థానిక రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు డ్యాం మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడిగా మురళీకృష్ణ గౌడ్

జహీరాబాద్ టౌన్: టీఆర్‌ఎస్ పార్టీ జహీరాబాద్ పట్టణ నూతన అధ్యక్షుడిగా మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ తన నివాసగృహంలో మురళీ కృష్ణగౌడ్‌ను శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జీ మాణిక్‌రావు, కౌన్సిలర్లు రాములు నేత, మోతిరాం, నామ రవికిరణ్‌గుప్తా, అబ్దుల్లా, యూనుస్, టీఆర్‌ఎస్ నాయకులు యాకూబ్, బెజుగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్


బర్దీపూర్‌లో పాల్గొన్న డబ్ల్యూహెచ్‌ఓ మానిటరింగ్ అధికారి, గ్రామసర్పంచ్

ఝరాసంగం(జహీరాబాద్): మీజెల్స్ , రుబెల్లా వ్యాధులపై ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ మండలంలోని పాఠశాలల్లో కొనసాగుతోంది. శనివారం మండల పరిధిలోని బర్దీపూర్, కుప్పానగర్, ఏడాకులపల్లి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాధి నివారణ కొరకు టీకాలను వేశారు. ఆయా గ్రామాలలోని పాఠశాలల్లో గ్రామ సర్పంచులు కోటజ్యోతి, శంకరయ్య, మాణిక్‌ప్రభులు హాజరై విద్యార్థులకు టీకాలు వేసే శిబిరాలను ప్రారంభించారు. మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని డబ్ల్యూహెచ్‌ఓ మానిటరింగ్ అధికారి విజయ్‌భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆందోళన చెందకుండా టీకాలను తప్పకుండా వేయించుకోవాలన్నారు. టీకాలను వేయించుకోవటం ద్వారా రోగాలు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్, జనప్రియ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు రత్నం ఏఎన్‌ఎమ్‌లు, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మీజిల్స్, తట్టు వ్యాధులు సోకకుండా ఉండేందుకు ఎంఆర్ వ్యాక్సినేషన్‌లు తప్పనిసరి అని వైద్యులు ప్రశాంతి, సుధాకర్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు చీకుర్తి, చాల్కి, మెటల్‌కుంట, మిర్జాపూర్(బి) తదితర గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినేషన్‌లు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే టీకాతో రెండు వ్యాధులను అరికట్టవచ్చన్నారు. 9నెలలకు పైబడి 15 సంవత్సరాలలో ఉన్న ప్రతి ఒక్కరికి తప్పకుండా వ్యాక్సినేషన్‌లు వేయింకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

దిగ్వాల్‌లో మిషన్ భగీరథ షురూ



దిగ్వాల్‌లో చేపట్టిన మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు

కోహీర్(జహీరాబాద్): ఎట్టకేలకు పోలీసుల బందోబస్తుతో మండలంలోని దిగ్వాల్ గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం పనులు ప్రారంభమైయ్యాయి. శనివారం ప్రొక్లెయినర్ సహాయంతో పైపులైన్ తవ్వకం పనులను చేపట్టారు. రోడ్డు విస్తరణ కార్యక్రమంలో నష్టపరిహారం విషయమై భూనిర్వాసితులకు, అధికారులకు మధ్య వివాదం కారణంగా గత కొంతకాలంగా సర్వీసు రోడ్డు నిర్మాణంతో పాటు మిషన్ భగీరథ పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులను సకాలంలో పూర్తి చేయాలన్న ఉన్నతాధికారుల వత్తిడి మేరకు అధికారులు పోలీసుల సహకారంతో పనులను ప్రారంభించారు. సర్వీసు రోడ్డు సమస్యను ఎల్ అండ్ టీ అధికారులతో చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాలని మండల ప్రజలకు తాగునీరందించే భగీరథ పనులకు అడ్డు చెప్పవద్దని పోలీసులు భూ నిర్వాసితులకు నచ్చజెప్పారు. పోలీసుల సూచన ప్రకారం భూనిర్వాసితులు భగీరథ పైపులైన్ నిర్మాణానికి అనుమతించారు.

Zone Guide

నేడు శ్రావణమాస సమాప్తి

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని దత్తగిరి కాలనీలో గల బసవ మంటపంలో ఆదివారం శ్రావణమాసం సమాప్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షుడు శంకర్‌పాటిల్ తెలిపారు. శ్రావణమాసం నెల రోజులపాటు బసవ మంటపంలో బసవ జ్యోతి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ముగింపు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


బాధితురాలికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ, తదితరులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్ గ్రామానికి చెందిన శారదకు శనివారం ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. శారద కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని మఖ్యమంత్రికి విన్నవించింది. స్పందించిన అధికారులు ముఖ్యమంత్రి సహాయ నిధి కింది చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు రాజ్‌కుమార్, మల్లికార్జున్, సమీన్, సందాన తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రియాజుద్దీన్, ప్రిన్సిపాల్
అంశం: కళాశాల నిర్వహణ
ఆదర్శ జూ.కళాశాల, ఝరాసంగం



సాక్షి: కళాశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు.
ప్రిన్సిపాల్: కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 53మంది, ద్వితీయ సంవత్సరంలో 49మంది విద్యార్థులు ఉన్నారు.
సాక్షి: విద్యార్థులకు ఏయే గ్రూపులు అందుబాటులో ఉన్నాయి.
ప్రిన్సిపాల్: కళాశాలలో బైపీసీ, సీఈసీ, ఎంపీసీ, ఎంఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయి.
సాక్షి: సీట్లు ఏమైనా ఇంకా ఖాళీగా ఉన్నాయా.. చేర్చుకుంటారా?
ప్రిన్సిపాల్: ఇంకా 107 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ నెల 23వరకు విద్యార్థులు వస్తే స్పాట్ అడ్మిషన్ చేసుకుంటాము.
సాక్షి: గత సంవత్సరం సాధించిన ఉత్తీర్ణతా శాతం ఎంత?
ప్రిన్సిపాల్: 65శాతం ఉత్తీర్ణత సాధించాం.
సాక్షి: ఉత్తీర్ణతను పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.
ప్రిన్సిపాల్: ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తున్నాం. వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.
సాక్షి: విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారా?
ప్రిన్సిపాల్: ఇటీవలే కళాశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థికి ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన పుస్తకాలను పంపిణీ చేశాం.
సాక్షి: అధ్యాపకుల కొరత ఉందా?
ప్రిన్సిపాల్: ప్రస్తుతం అధ్యాపకుల కొరత ఏమీ లేదు. ఐదుగురిని రోజువారీగా బోధించేందుకు నియమించాం.
సాక్షి: కళాశాలలో సీసీ కెమెరాలు ఉన్నాయా?
ప్రిన్సిపాల్: కళాశాలలో సీసీ కెమెరాలు ఇటీవలే ఏర్పాటు చేశాం. ప్రతీ తరగతి గదితో పాటు ఎంట్రౌన్స్‌లలో మొత్తం 16 సీసీకెమెరాలు ఉన్నాయి.

– ఝరాసంగం(జహీరాబాద్)



బీటీ రోడ్డు ఇలా..



మునిపల్లి మండలంలోని గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పైపులైన్ ద్వారా మంజీర నీరు సరఫరా కోసం పైపులైన్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా తవ్విన నల్లరేగడి మట్టిని బీటీ రోడ్డుపై పోయడంతో చినుకు పడితే రోడ్డంతా చిత్తడిగా మారుతోంది. ఆయా గ్రామాలకు వెళ్లేవారు ఈ రోడ్డు పై నుంచి వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

న్యూస్ బాక్స్

తెరిపినివ్వని చిరుజల్లులు

మునిపల్లి(అందోల్): రెండు రోజులుగా ఆయా గ్రామాల్లో చిరు జల్లులు పడుతున్నాయి. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో కురిసిన చిరు జల్లులు తెరిపినివ్వకపోవడంతో పశుపెంపకం దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షం పత్తి పంటతో పాటు ఇతర పంటలకు ఎంతో ఉపయోగ పడుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పుల్‌కల్‌లో...

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి ముసురుతో కూడిన వర్షం పడుతోంది. వారం రోజులుగా వర్షాలు లేక పోవడంతో రైతులు కలుపు తీత పనులు చేశారు. తుఫాన్ ప్రభావంతో మూడు రోజులు వర్షం పడుతుందని వాతావరణ శాఖ చెప్పడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని పోతులబోగుడ మోడల్ పాఠశాలలో 2017–18 సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల హెచ్‌ఎం నీరజ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు కనీసం 3వ తరగతి వరకు చదివిన స్టడీ సర్టిఫికెట్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల, నివాస, ఆదాయ ధ్రువ పత్రాలతో పాటు పాస్‌ఫోటో సైజు రెండు ఫోటోలు తీసుకొని పాఠశాలలో సంప్రదించాలన్నారు.అడ్మిషన్లకు చివరి తేదీ వచ్చే నెల సెప్టెంబర్ 4 అని తెలిపారు.

మొక్కలను పరిరక్షించాలి

మునిపల్లి(అందోల్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరిత హారం పథకంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షించే బాధ్యత మీదే నని జిల్లా ఫారెస్టు అధికారి వెంకటేశ్వర్‌రావు బీట్ అధికారి వినాయత్ అలీకి సూచించారు. శనివారం మండలంలోని తాటిపల్లి, మన్‌సాన్‌పల్లి గ్రామ శివారు వరకు నాటిన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో నాల్గు సార్లు మొక్కలకు ట్యాంకర్లతో నీళ్ల పోయాలని తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ డిప్యూటీ రెంజ్, మునిపల్లి మండల ఇంచార్జీ అధికారి విజయరాణి, మండల ఫారెస్టు బీట్ అధికారి వినాయత్ అలీ, అటవి శాఖ సిబ్బంది, బాలకృష్ణంరాజ్, సేక్షన్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ తుకరాంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

పొంచి ఉన్న ప్రమాదాలు



ఖాదిరాబాద్ గ్రామ శివారులో వైర్లపై చెట్ల తీగలు



గొర్రెకల్ శివారులో కట్టె స్తంభం



ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

- జనావాసాల్లో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు
- పొలాల్లో చేతికందే ఎత్తులో తీగలు
- కట్టె స్తంభాలను ఏర్పాటు చేసుకున్న రైతులు
- ఆందోళన చెందుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

వట్‌పల్లి(అందోల్): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రజల పాలిట ప్రమాదకరంగా మారాయి. రహదారుల పక్కన, ఇళ్ల సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్సుఫార్మర్లకు కంచె నిర్మించకపోవడంతో ఎప్పుడేం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. అడపాదడపా అనేక విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం సరైన శ్రద్ధ కనబర్చడం లేదు. ట్రాన్సుఫార్మర్ల చుట్టూ కంచెలు నిర్మించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. మండల పరిధిలో విద్యుత్ ట్రాన్సుఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి.ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా విద్యుదాఘాతానికి గురికావల్సిందే. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణ నష్టం సంభవిస్తే కాని ట్రాన్స్‌కోఅధికారులు స్పందించడం లేదు. తమకేమాత్రం సంబంధం లేదన్నట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలతో పాటు మూగజీవాల ప్రాణాలకూ ముప్పు పొంచి ఉన్నా విద్యుత్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏ గ్రామంలో చూసినా..

మండలంలోని పలు గ్రామాలలో ఎక్కువగా రహదారుల పక్కన, జన సంచారం ప్రదేశాలలో కంచె లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు. గొర్రెకల్, మర్వెల్లి గ్రామాలలో రహదారుల పక్కన ఇళ్లకు దగ్గరగా ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి, వట్‌పల్లిలో భూత్కూర్ గ్రామానికి వెళ్లే దారిలో, కేరూర్ గ్రామ పంచాయతీ దగ్గరలో, బిజ్లీపూర్–కేరూర్ గ్రామాల మధ్య రోడ్డు పక్కనే కంచె లేకుండా ఏర్పాటు చేశారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ తీగలు యమపాశాల్లా తయారయ్యాయి. కొన్ని చోట్ల విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతుండడంతో రైతులు కట్టెలను కరెంట్ స్తంభాలుగా ఏర్పాటు చేసుకున్నారు.దీంతో గాలికి తీగలు ఊగుతుంటే ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షాలకు చెట్లన్ని చిగురించి చెట్ల తీగలు కరెంట్ స్తంభాలపై ఉన్న విద్యుత్ తీగలను అల్లుకొని ప్రమాదకరంగా మారాయి.

మృత్యువాత పడుతున్న మూగజీవాలు

గ్రామీణ ప్రాంతంలో ప్రమాదవశత్తు విద్యుదాఘాతానికి గురై మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రజల ప్రాణాలకూ కరెంట్ వల్ల రక్షణ లేని పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్లకు కంచెను ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

రోడ్ల పక్కన, జనావాసాల మధ్య, ఇతర ప్రాంతాల్లో కంచె లేకుండా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి తగిన చర్యలు చేపట్టేందుకు సిబ్బందికి తెలియజేశాం. ఏవైనా సమస్యలుంటే ఎప్పటికప్పుడు మా దృష్టికి తేవాలని సూచించాం. కంచె లేకుండా ఉన్న ట్రాన్సుఫార్మర్ల గద్దె ఎత్తు పెంచడం లేదా కంచె నిర్మాణ పనులు చేపడుతాం. అదేవిధంగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేస్తాం. విద్యుత్ తీగలపై ఉన్న చెట్లతీగలను తొలగిస్తాం.

– శ్రీనివాస్, ట్రాన్స్‌కో డీఈ

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై నిర్లక్ష్యం

అందోలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సంజీవరావు



జోగిపేట(అందోలు): అందోలును రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి అధికార పార్టీ నిర్లక్ష్యం వహిస్తోందని అందోలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, మెదక్ జిల్లా అధ్యక్షుడు బి.సంజీవరావు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అన్ని రకాలుగా అందోలు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆమోదయోగ్యమైన ప్రాంతమన్నారు. అందోలు, పుల్కల్, హత్నూర, వట్‌పల్లి, మునిపల్లి మండలాలను కలుపుకొని డివిజన్ ఏర్పాటుకు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ఎంపీలు ప్రయత్నించాల్సి ఉండాల్సిందన్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంతానికి అన్యాయం జరిగిందన్నారు. డివిజన్ ఏర్పాటు అయినట్లయితే తప్పకుండా ఈ ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందేదన్నారు. హరీశ్‌రావు చొరవతోనే నారాయణఖేడ్ డివిజన్‌గా ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా అందోలును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ఆయన కోరారు. జిల్లా విభజనతో కొన్ని ప్రభుత్వ శాఖలు సంగారెడ్డిలోకి వెళ్లిపోయాయన్నారు. జిల్లాల విభజనతో నియోజకవర్గం మూడు ముక్కలైందన్నారు. నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాలు మెదక్ జిల్లాలోకి, అందోలు, పుల్కల్, మునిపల్లి, రాయికోడ్, వట్‌పల్లి మండలాలను సంగారెడ్డి జిల్లాలోకి మార్చారని అన్నారు. దీంతో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అందోలును రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అవసరమైతే వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమన్నారు.

లోకల్ వాయిస్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



రాయికోడ్(అందోల్): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి. పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలి. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగస్తులకు పెన్షన్ అందని దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించాలి. పెన్షన్ పొందడం ప్రభుత్వ ఉద్యోగుల హక్కుగా గుర్తించాలి. పదవీ విరమణ పొందిన అనంతరం ప్రతీ ఉద్యోగికి పాత విధానం ద్వారా పెన్షన్ అందేలా చూడాలి.

– శ్రీరామ్, ఉపాధ్యాయుడు.

వెండితెర

12

మన అందోల్

సాక్షి సంగారెడ్డి

ఆదివారం | ఆగస్టు | 20 | 2017





జయ జానకీ నాయకా:
వెంకటేశ్వర 70 ఎంఎం
(జోగిపేట)
బాహుబలి–2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్ 11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

పదిలో జిల్లా ఫస్ట్ వచ్చేందుకు కృషి చేయాలి

మునిపల్లి(అందోల్): పదవతరగతిలో అధిక మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ వచ్చేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ పవన్ కుమార్ విద్యార్థులను కోరారు. శనివారం మల్లికార్జుపల్లి ఉన్నత పాఠశాలకు డిజిటల్ బోర్డుతో పాటు పదవతరగతి విదార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జాబ్ మెట్రిక్, పెన్నుల పంపిణీ కార్యక్రమం పూర్వ విద్యార్థుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇష్టపడి చదివి అధిక మార్కులు సాధిస్తేనే ఉన్నత పదవులు పొందవచ్చన్నారు. అంతకు ముందు ఎంపీడీఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు కార్తిక్, సంగమేశ్వర్, మల్లికార్జున్, సంతోష్‌లు డిజిటల్ బోర్డు, పరీక్ష ప్యాడ్‌లను ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేయించారు.

నిబంధనల ప్రకారం బియ్యం పంపిణీ చేయాలి

మునిపల్లి(అందోల్): ప్రభుత్వ నిబంధనల ప్రకారమే లబ్ధిదారులకు నిత్యావసర సరుకులలో భాగంగా బియ్యం పంపిణీ చేయించాలని ఆయా గ్రామాల వీఆర్‌ఓలను తహసీల్దార్ పద్మావతి అదేశించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాల వీఆర్ఓ, రేషన్ షాపు డీలర్లకు బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూప్రభుత్వ నిబంధనలను డీలర్లు తప్పకుండా పాటించాల్సి ఉంటుందన్నారు.

ఆరోగ్యం కోసమే టీకాలు

మునిపల్లి(అందోల్):ప్రాణాంతకమైన వ్యాధి నిర్మూలన కోసమే పిల్లలందరికి మీజెల్స్, రుబెల్లా ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తున్నట్టు మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ తెలిపారు. శనివారం మండలంలోని లింగంపల్లితో పాటు ఆయా గ్రామాలలో వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సినేషన్ వివరాలను తెలుసుకునేందు కోసం ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఎంఆర్ వ్యాక్సిన్ టీకాను ఎలా తీయాలో వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశంతో పాటు వైద్య సిబ్బంది మురళి, శైలెంధర్‌తో పాల్గొన్నారు.

ప్రకృతి.. చిత్రకారుడు



ఆస్వాదించే మనసుండాలే గాని నిత్యం జీవితంలో ప్రకృతి గీసిన దృశ్యాలెన్నో దర్శనమిస్తాయి. చిత్రకారులు, ఫొటోగ్రఫీ రంగంలో నిపుణులు ఈ విషయంలో కాస్త ముందంజలో ఉంటారని చెప్పవచ్చు. వట్‌పల్లి మండల పరిధిలోని మర్వెల్లి గ్రామానికి చెందిన ఒక రైతు చేనులో రెండు వృక్షాలు కొన్నేళ్లుగా సమాంతరంగా పెరిగి ఇటీవల ఓ వృక్షం మోడు వారింది. మరో వృక్షం పచ్చదనంతో కళకళలాడుతోంది. ఒకే ప్రదేశంలో ఓ చెట్టు పచ్చగా మరో చెట్టు మోడు వారి రహదారి వెంట వెళ్లే చూపరులను ఆకర్షిస్తోంది. ఈ అరుదైన దృశ్యం 'సాక్షి' కెమెరాకు చిక్కింది.

– వట్‌పల్లి(అందోల్)

జోగిపేటలో పండ్లు పంపిణీ చేసిన ఫొటోగ్రాఫర్లు



జోగిపేట: ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు



రాయికోడ్: ఫొటోగ్రాఫర్ల ర్యాలీ

జోగిపేట(అందోలు): ప్రపంచ ఫొటో గ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగిపేట ఫొటో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న సుమారు 30 మంది రోగులకు యూనియన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేసినట్లు మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బి.రాజు, కార్యవర్గ సభ్యులు సంగమేశ్వర్, సంతోష్, రఘు, మోషే , మనీష్, రామకృష్ణ, హరీష్, రజాక్, ప్రేమ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌లో శనివారం అంతర్జాతీయ ఫొటోగ్రఫీ డేను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల ఫొటోగ్రాఫర్లు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఏఎస్ఐ బసవరాజుతో కలిసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం సమావేశమైన ఫొటోగ్రాఫర్లు పలు అంశాలపై చర్చించారు. ఫొటోలు, ఫొటోగ్రఫీ దినోత్సవ ప్రత్యేకతలను సంఘం నాయకులు వివరించారు.

ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫొటోగ్రాఫర్లు సుభాష్, భాస్కర్, చంద్రకాంత్, పాండు, ప్రశాంతకుమార్, నర్సింలు, భూమేష్, లింగం, మాణయ్య, రసూల్, యాదుల్, రవి, తుల్జారామ్ తదితరులు ఉన్నారు.

వికలాంగ విద్యార్థికి ఎస్‌బీఐ చేయూత



లబ్ధిదారుకు స్కూటీ అందజేస్తున్న దృశ్యం

మునిపల్లి(అందోల్): వికలాంగ విద్యార్థికి మునిపల్లి భారతీయ స్టేట్ బ్యాంకు సబ్సిడీపై బ్యాంకులో రుణం మంజూరు చేసి స్కూటీని అందజేసి చేయూతనిచ్చి అదుకుంది. శనివారం మండలంలోని మునిపల్లి ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ నిరంజన్ వికలాంగ విద్యార్థి చాకలి నర్సింలుకు స్కూటీని అందజేశారు. సదాశివపేటలో డిగ్రీ చదవడానికి ఇబ్బంది అవుతుందని 2016–17లో ఎడ్యుకేషన్ లోను మంజూరు చేయాలని అప్పట్లో నర్సింలు బ్యాంకులో దరఖాస్తు చేశారు. దీంతో బ్యాంకు అధికారులు ధరఖాస్తును పరిశీలించి ఎడ్యుకేషన్ లోన్‌లో భాగంగా బ్యాంకు ద్వారా రూ. 50 వేలు, సబ్సిడీపై 30 వేల రూపాయలను మంజూరు చేశారు. చాకలి నర్సింలుకు బ్యాంకు మెనేజర్ నిరంజన్ స్కూటీని అందజేశారు. బ్యాంకులో సబ్సిడీపై ఎడ్యుకేషన్ ద్వారా రుణం మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ అఫీసర్ శౌరిప్రసాద్, క్యాషియర్ జానారెడ్డి, ఉపసర్పంచ్ రమేశ్‌గౌడ్, నాయకులు పరమేశ్వర్, సిద్దయ్యస్వామి పాల్గొన్నారు.

మోడల్ కాలేజీలో ప్రవేశాలకోసం దరఖాస్తులు

పుల్‌కల్(అందోల్): మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని బస్వాపూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్‌లో మొదటి సంవత్సరంలో చేరేందుకు గాను దరఖాస్తులు నేరుగా పాఠశాలలో చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతియఫ్‌సీబా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీతో పాటు 10వ తరగతిలో 14 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అసక్తి గల విద్యార్థులు సోమవారం లోగా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విజయమే లక్ష్యంగా కృషి చేయాలి

ఎన్‌ఎస్‌యూఐ జిల్లా సమన్వయకర్త వినయ్‌గౌడ్

వట్‌పల్లి(అందోల్): కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా సమన్వయకర్త వినయ్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన వట్‌పల్లిలో రాయికోడ్,అందోల్ మండలాల ఎన్‌ఎస్‌యూఐ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన విలాస్‌రెడ్డి, ప్రశాంత్‌యాదవ్‌లను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడి దామోదర్ రాజనర్సింహ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టును తనిఖీచేసిన ఏఎంసీ చైర్మన్

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని శివంపేటలో గల వ్యవసాయ శాఖ చెక్‌పోస్టును శనివారం జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ డీబీ నాగభూషణం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత అదాయం వస్తుంది అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా సరుకులు తరలించే వాహనాలను పట్టుకోవాలని సూచించారు. చైర్మెన్ వెంట టీఆర్ఎస్ నాయకులు వెంటకేశం తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ



సంతోష్‌కుమార్

అంశం : గొర్ల పంపిణీ

పశువైద్యాధికారి, మునిపల్లి



సాక్షి: మండలంలో గొర్రెల యూనిట్‌లో మొత్తం సభ్యులు ఎంత మంది?

పశువైద్యాధికారి: 1591 మంది సభ్యులు

సాక్షి: మొదటి విడతలో ఎంత మంది సభ్యులకు గొర్లను పంపిణీ చేస్తున్నారు?

పశువైద్యాధికారి: 800 మంది లబ్ధిదారులకు

సాక్షి: ఇప్పటి వరకు ఎన్ని గ్రామాలకు గొర్లను పంపిణీ చేశారు?

పశువైద్యాధికారి: మండలంలోని చీలపల్లి, పెద్దచల్మెడ గ్రామాలలో పంపిణీ చేశాం.

సాక్షి: గొర్లను ఎక్కడి నుంచి తెస్తున్నారు?

పశువైద్యాధికారి: అనంతపూర్, కర్నూలు

సాక్షి: గొర్లకు ఇన్సూరెన్స్ చేస్తున్నారా.. ఎప్పటి నుంచి అమలు అవుతుంది?

పశువైద్యాధికారి: లబ్ధిదారులకు పంపిణీ చేసిన నాటి నుంచి గొర్లకు ఇన్సూరెన్స్ అమలవుతుంది. ప్రతీ గొర్రెకు ట్యాగ్ వేస్తున్నాం. అలాగే వెంట వెంటనే బీమా కవర్ అయ్యేలా గొర్రెల వివరాలను సంబంధిత కంపనీలకు అందజేస్తున్నాం.

సాక్షి: గొర్రెలు ప్రమాద వశాత్తు మృతి చెందితే బీమా ఎలా పొందవచ్చు?

పశువైద్యాధికారి: గొర్రె మృతి చెందిన వెంటనే ఫొటోలను తీసి, చెవికి వేసిన ట్యాగ్ పోగును అధికారులకు అందజేయాలి. మృతి చెందిన గొర్రెకు పోస్టు మార్టం నిర్వహించి నివేదికను ఇన్సూరెన్స్ అధికారులకు అందజేస్తాం. డబ్బులు మంజూరు కాగానే గొర్ల కాపరులకు పంపిణీ చేస్తాం.

– మునిపల్లి(అందోల్)

హలో సాక్షి..
నారాయణఖేడ్ : 90101 44464,
కల్హేర్: 9440776920,
కంగ్టి: 9949849058,
మనూరు: 9951186858
సిర్గాపూర్: 8500054745



ఈ గుంత ఇంతేనా..?



సంగారెడ్డి-నాందేడ్ జాతీయ రహదారి పక్కన మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు పనుల కోసం తవ్విన గుంతను పూడ్చక పోవడంతో ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలి.

–కల్హేర్(నారాయణఖేడ్)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

తాగునీటికీ తిప్పలే..!

- వేసవిని తలపిస్తున్న తాగునీటి ఎద్దడి
- వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా పెరగని భూగర్భజలాలు
- సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద మహిళల పడిగాపులు
- ఐదు రోజులుగా పత్తాలేని మంజీర నీటి సరఫరా
- చోద్యం చూస్తున్న అధికారులు



బోర్గి సర్దార్‌తండాలోని పాఠశాల బోరు వద్ద గిరిజన మహిళలు

కంగ్టి(నారాయణఖేడ్):

ఒక పక్క నిత్యం ముసుర్లు పడుతుంటే మరోవైపు తాగునీటి కోసం గంటల తరబడి సింగిల్‌ఫేజ్ మోటర్ల వద్ద మహిళలు పడిగాపులు కాస్తున్నారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని 26 గ్రామాలు, 18 గిరిజన తండాలలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మంజీర మంచినీటి పథకం నుంచి తాగునీటి సరఫరా తరుచుగా నిలిచిపోతుండటంతో ప్రజలు నీటి కొరతతో అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఐదు రోజుల నుంచి మంజీర తాగునీరు సరఫరా నిలిచిపోయింది. గ్రామాల్లో నాలుగు రోజులు నీరు సరఫరా అయితే వారం రోజులు రావడం లేదని మహిళలు వాపోతున్నారు. మంజీర నదిలో నీరు పుష్కళంగా ఉన్నా తాగేందుకు నీటి కోసం ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పదే పదే అధికారుల సమావేశాలు, ప్రణాళికలు కాగితాలకే పరిమితం అవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రం కంగ్టి గ్రామంతో పాటు మరో 9 ఆవాస ప్రాంతాలకు గత ఉప ఎన్నికల ముందు రూ. 50 లక్షల వ్యయంతో ప్రారంభించిన కౌలాస్‌నాలా నీటి పథకం ద్వారా గత నాలుగు నెలలుగా సరఫరా నిలిచిపోయింది. ఆ పథకం ద్వారా నీరందించే కొన్ని గ్రామాలకు రివర్స్ పంపింగ్‌తో నీరు అందిస్తున్నా బోర్గి, చౌకన్‌పల్లి గ్రామాలకు నీరందడం లేదు. బోర్గి సర్దార్‌తండాకు నీటి వసతి ఏర్పాటు చేసి ఏడాది కాకముందే అధికారుల నిర్లక్ష్యంతో మళ్లీ తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. నీటి సరఫరాలో అధికారులు అలసత్వం వీడి అవసరమైన చోట సకాలంలో పైపులకు, మోటార్లకు మరమ్మతులు చేస్తే మండలంలో నీటి సమస్య పరిష్కారం అవుతదని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పైప్‌లైన్ మారిస్తేనే ప్రయోజనం..

నాగల్‌గిద్దా మండలంలోని కరస్‌గుత్తి వద్ద పైప్‌లైన్ లీకేజీతో సమస్యలు తరుచుగా తలెత్తుతున్నాయి. ప్రతీ సారి రిపేర్ చేసిన వెంటనే మరో చోట లీకేజీతో నీరు ముందుకెళ్లడం లేదు. కౌలాస్ నాలా పథకంలో నీరు సరఫరా చేయాల్సిన గ్రామాలకు సైతం మంజీరా నీరు రివర్స్ పంపింగ్ చేయడం ద్వారా నీరందిస్తాం. రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తవుతాయి.

–శ్రీకాంత్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, కంగ్టి మండలం


వారం రోజులుగా నీరు రావడం లేదు..



మా గ్రామంలో మంజీర నీరు వారం రోజులుగా రావడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. నెలలో కనీసం 10 రోజులు కూడా సక్రమంగా నీరు రాకపోతే ఎట్లా? ఎప్పటికి పైప్‌లు పగిలాయని చెబుతూ అధికారులు కాలం గడుపుతున్నారు.

–మైపాల్‌రెడ్డి, బాన్సువాడ, కంగ్టి మండలం

కష్టాలు తీరేలా లేవు..



గతంలో పెద్ద, పెద్ద లీడర్లు, ఆఫీసర్లు వచ్చి తాగునీటి కోసం నల్లాలు కట్టించారు. నాలుగైదు నెలలు మాత్రమే నీరు వచ్చాయి. ఆరు నెలల నుండి మాకు తిప్పలు తప్పలేదు. ఎవరు వచ్చినా మాకు నీటి కష్టాలు తప్పేలా లేదు.

–నారాయణ, బోర్గి సర్దార్‌తండా, కంగ్టి మండలం

న్యూస్ బాక్స్

ఎక్సైజ్ అధికారికి సన్మానం



నారాయణఖేడ్: జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రయ్య గౌడ్‌ను కల్లుగీత కార్మిక సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈఎస్‌గా బాధ్యతలు స్వీకరించాక అనంతరం చంద్రయ్య గౌడ్ తొలిసారిగా నారాయణఖేడ్‌కు వచ్చారు. సంఘం బాధ్యులు వెంకాగౌడ్, చాపా జ్ఞానేశ్వర్‌లు శాలువా, పూలమాలలతో చంద్రయ్యను సన్మానించారు.

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని బాచేపల్లిలో శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. సర్పంచ్ గంజాయి లక్ష్మి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల దుర్గరెడ్డి, గంజాయి సంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

సంత్ సేనా మహారాజ్ జయంతి ఉత్సవాలు

నారాయణఖేడ్: సంత్ సేనా మహారాజ్ 227వ జయంతి ఉత్సవాలను సిర్గాపూర్ మండలంలోని అంతర్గాం గ్రామంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తాలూకా నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పుండరీకం ఆధ్వర్యంలో సంత్ సేవా మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భజనలు, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నేతలు రాములు, రవి, గంగారాం, నాయకులు నారాయణ, అశోక్, రాములు, అంజయ్య, శంకర్, నరేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ విజేతకు ఎమ్మెల్యే సన్మానం



రాములును సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండల కేంద్రానికి చెందిన బౌతపిల్లి రాములు ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి బంగారుపతకం సాధించాడు. మారుమూల ప్రాంతమైన సిర్గాపూర్ నుంచి రాష్ట్రస్థాయి అవార్డు సాధించటం మామూలు విషయం కాదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం రాములును ఖానాపూర్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాములు జాతీయ స్థాయి పోటీలకి ఎంపికయ్యాడని, జాతీయ స్థాయిలో ఖేడ్ పేరును లిఖించాలని ఆకాంక్షించారు. సిర్గాపూర్ పేరును రాష్ట్రస్థాయిలో నిలిపినందుకు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మనీష్‌పాటిల్, ఎంపీటీసీ సభ్యుడు సంజీవరావు, టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు యాదవరావు, నాయకులు భూషణం, క్రిష్ణ, రాజు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: మండలంలోని చాంద్‌ఖాన్‌పల్లికి చెందిన బి.నర్సింహులుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 17 వేల చెక్కును ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి శనివారం తన క్యాంపు కార్యాలయంలో అందించారు. ఇటీవల నర్సింహులు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. కార్యక్రమంలో ఖేడ్ ఇన్‌చార్జీ సర్పంచ్ నజీబ్, ఎంపీటీసీ సభ్యులు ముజమిల్, మూఢ రామకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ బాసిత్, నాయకులు సామెల్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఇంకుడు గుంతల బిల్లులు చెల్లించండి



మనూరు(నారాయణఖేడ్): మండల పరిధిలోని అతిమ్యాల్‌లో ఇంకుడు గుంతలు నిర్మించుకొని ఏడాది గడుస్తున్న లబ్ధిదారులకు బిల్లులు రాలేదు. వారం రోజుల్లో బిల్లులు ఇస్తామని చెప్పిన అధికారులు, ఇంత వరకు ఇప్పించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలి.

–శ్రీను, అతిమ్యాల్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

12
మన నారాయణఖేడ్
సాక్షి సంగారెడ్డి
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: పిడా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

ఖేడ్ సమగ్రాభివృద్ధిపై చర్చాగోష్టి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఈనెల 20న పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో ఉదయం 11 గంటలకు చర్చాగోష్టి నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి చిరంజీవి ఆదివారం తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంత వెనుక బాటుతనం, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు పాలకులు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. చర్చావేదికకు ఆలిండియా కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు చెప్పారు.

బ్యూటీషియన్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణ కేంద్రంలో ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ అశోక్ శనివారం తెలిపారు. 2 నెలల వ్యవధితో ఈ శిక్షణ ఉంటుందని దరాఖాస్తు చేసుకునేవారు తమ జిరాక్స్ సర్టిఫికెట్లు, ఫోటోలు, ఆధార్‌కార్డు జిరాక్స్‌ను వెంట తీసుకురావాలని సూచించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తామని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9492914660, 9553873340 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

తండాలో నీటి సరఫరా ప్రారంభం

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని బాచేపల్లి పంచాయతీ పరిధిలోని బల్కంచెల్క తండాలో శనివారం నీటి సరఫరాను ప్రారంభించారు. కామారెడ్డి రోడ్డు రవాణా శాఖ కమిషనర్ దుర్గప్రమీల, సర్పంచ్ గంజాయి లక్ష్మీ నల్లాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తండాకు చెందిన ఎంవిఐ మూడ్ కిషన్‌సింగ్, కామారెడ్డి ఎంవీఐ వెంకట్‌స్వామి, టీఆర్‌ఎస్ నాయకులు గంజాయి సంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తండా ప్రముఖులు రూప్‌సింగ్, జైపాల్, మన్మోహన్‌నాయక్ పాల్గొన్నారు.



కబడ్డీ.. కబడ్డీ..

అండర్ 17 విద్యార్థులకుఖోఖో, కబడ్డీ తదితర పోటీల ఎంపిక శిబిరాన్ని స్థానిక అప్పారావుషెట్కార్ మినీ స్టేడియంలో శనివారం నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేశారు.

–నారాయణఖేడ్

వాసవీక్లబ్ సేవలు అభినందనీయం



నారాయణఖేడ్: విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న క్లబ్ బాధ్యులు

నారాయణఖేడ్: మారుమూల ప్రాంతంలో ఉన్న నారాయణఖేడ్ వాసవీక్లబ్ జిల్లా స్థాయిలోనే సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ వంకమామిడి రాజేందర్ అన్నారు. శనివారం ఆయన అఫిషియల్ విజిట్‌ను నిర్వహించారు. కొండాపూర్ ఆశ్రమంలో క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వంకమామిడి రాజేందర్ మాట్లాడుతూ..క్లబ్ బాధ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. చంద్రసేన్ గుప్తా సమాజ సేవను కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన వాసవీక్లబ్ ఈరోజు అంతర్జాతీయ స్థాయిలో సుమారు 20 కిపైగా దేశాల్లో క్లబ్‌లను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో క్లబ్ జోన్‌చైర్మన్ బాదల్‌గాం నగేష్, అధ్యక్షుడు భూషణం క్లబ్ సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ కొంపల్లి విద్యాసాగర్, క్యాబినేట్ ట్రెజరర్ పాలారపు పూర్ణచందర్ రావు, జోన్ చైర్మన్ నగేష్, అధ్యక్షుడు కే. భూషణం, కార్యదర్శి కోటగిరి సాయిబాబు, అర్థం కృష్ణమూర్తి, క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

సిర్గాపూర్(నారాయణఖేడ్): పరులకు సేవ చేయడం, దైవానికి సేవ చేయడం ఒక్కటేనని వాసవిక్లబ్ జిల్లా డిప్యూటీ గవర్నర్ విద్యాసాగర్ అన్నారు. శనివారం మండలంలోని కడ్పల్‌లో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో 20 మంది అనాథ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఆర్థికంగా వెనుకబడి, నిరక్షరాస్యులైన వడ్ల స్వరూపకు ఉపాధి పొందడానికి కుట్టుమెషిన్ అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ విద్యాసాగర్ ఖేడ్ జోన్ చైర్మన్ నగేష్, వాసవియన్లు చంద్రశేఖర్, పూర్ణచందర్, కోటగిరి సంతోష్, సాయిసంగమేశ్వర్, వనిత క్లబ్ అధ్యక్షులు బేగి స్వాతి, కార్యదర్శి పద్మ, కోశాధికారి అనురాధ, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా భవానీమాతకు పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని బాచేపల్లి బల్కంచెల్క తండాలో విశ్వమాలిని, జగదాంబ మందిరంలో శనివారం భవానీమాత దీక్షదారులు వైభవంగా పూజలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా రోడ్డు రవాణ శాఖ కమీషనర్ దుర్గప్రమీల, ఎంవిఐ వెంకట్‌స్వామి భవానీ మాత, సేవాలాల్ మహరాజును దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు. తండాకు చెందిన మందిరం ధర్మకర్త ఎంవీఐ మూడ్ కిషన్‌సింగ్ ఆధ్వర్యంలో గిరిజనులు 41 రోజుల భవానీమాత మండల దీక్షలు చేపట్టారు.కార్యక్రమంలో సర్పంచ్ గంజాయి లక్ష్మి, సంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, భవానీ దీక్షదారులు రాములు, శంకర్, రూప్‌సింగ్, జైపాల్ పాల్గొన్నారు.

డాక్ ఉద్యోగుల ర్యాలీ



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

నారాయణఖేడ్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్టల్‌శాఖ డాక్ ఉద్యోగులు శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నారాయణఖేడ్ పోస్టాఫీస్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శిరోమణి మాట్లాడుతూ..ఉద్యోగులకు 8గంటల పనివిధానం కొనసాగించాలన్నారు. జీడీఎస్‌లకు సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలన్నారు. కమలేశ్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో సంఘం నాయకులు నాగయ్య, అశోక్, హన్మారెడ్డి, దత్తాత్రి, పాండురంగం, గంగారాం, మాణిక్యప్ప, శివరాజ్ పాల్గొన్నారు. సమ్మె శిబిరాన్ని జిల్లా ప్రజాశిక సంఘం మాజీ సభ్యుడు నగేష్ షెట్కార్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

Zone Guide

నేడు గణేష్ ఉత్సవ కమిటీలతో పోలీసుల సమావేశం


నారాయణఖేడ్: గణేష్ ఉత్సవ కమిటీలతో ఈనెల 20న ఉదయం 10 గంటలకు నారాయణఖేడ్ పోలీస్‌స్టేషన్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..నారాయణఖేడ్ పట్టణంతోపాటు, మండలంలోని గ్రామాల్లో గణేష్ ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించే సంఘాల బాధ్యులు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన అనుమతులు, నియమ నిబంధనలపై చర్చించనున్నట్లు చెప్పారు.

నేడు రాజీవ్ జయంతి ఉత్సవాలు

నారాయణఖేడ్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి ఉత్సవాలను ఈనెల 20 న ఘనంగా నిర్వహించనున్నట్లు యువజన కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వినోద్‌పాటిల్ శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించనున్నట్లు చెప్పారు. మండలంలోని కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. మండల కేంద్రాలతోపాటు, గ్రామాల్లోనూ రాజీవ్ జయంతి ఉత్సవాలు జరపాలని కార్యకర్తలకు సూచించారు.

ఇంటర్వ్యూ

రాచప్ప
అంశం : ఉపాధిహామీ
టెక్నికల్ అసిస్టెంట్, మనూరు



ప్రశ్న: స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్లు కట్టుకునేవారికి జాబ్ కార్డు అవసరం అంటున్నారు? కాని చాలమంది మంది లబ్ధిదారులకు జాబ్ కార్డులు లేవు కదా?
జవాబు: అవును, మరుగు దొడ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు జాబ్ కార్డు లేన్నట్లయితే వారి ఆధార్ కార్డుతో మండల కేంద్రంలోని ఉపాధిహామీ కార్యాలయంలో సంప్రదిస్తే వెంటనే తాత్కలిక జాబ్ కార్డును అందిస్తాం?
ప్రశ్న: తాత్కలిక జాబ్ కార్డుతో ఇతర ఏమైన ప్రయోజనాలు ఉన్నాయి?
జవాబు: తాత్కలిక జాబ్ కార్డుతో కొంత మేర లాభాలు ఉన్నాయి. జాబ్ కార్డులేని వారు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే సంబందిత బిల్లులు వారి ఖాతాలోనే జమ చేయడం జరుగుతుంది. ఇది హరిత హారంకు కూడా పనిచేస్తుంది. కానీ కూలి పనులు చేయడానికి మాత్రం వర్తించదు.
ప్రశ్న: స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్లను నిర్మించుకునే వారికి బిల్లులు ఎంత ఇస్తున్నారు?
జవాబు: మరుగుదొడ్డికి రూ.12 వేలు, ఇంకుడు గుంతలు నిర్మించుకునే వారికి రూ.4 వేలు అందించడం జరుగుతుంది.
ప్రశ్న: డబ్బులు ఎలా చెల్లిస్తారు?
జవాబు: మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి గ్రామపంచాయతీ ద్వారా డబ్బులు చెల్లిస్తాం. మొదటి విడతలో రూ. 6 వేలు, రెండో విడుతలో మరో రూ.6 వేలు అందిస్తాం.
ప్రశ్న: గ్రామ పంచాయతీలో డబ్బులు ఎవరు ఇస్తారు?
జవాబు: గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామైఖ్య సంఘం సభ్యుల సంతకంతో సంబందిత డబ్బుల చెక్కును లబ్ధిదారులనికి అందిస్తాం.

–మనూరు(నారాయణఖేడ్)



జిన్నారం గ్రామ ప్రధాన రహదారి పక్కనే ఓ గుంత ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది కాలంగా ఈ గుంతను పూడ్చివేయటంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

యథేచ్ఛగా కలప అక్రమ రవాణ

- అంతరించిపోతున్న అటవీ సంపద
- పట్టించుకోని అధికారులు

జిన్నారం(పటాన్‌చెరు):అడవుల నుంచి తరచూ కలప అక్రమంగా తరలుతోంది. ప్రతి నిత్యం కలప అడవుల నుంచి తరలుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఇటువైపు చూడటం లేదు. మండలంలోని జిన్నారం, ఖాజీపల్లి, వావిలాల, మంగంపేట గ్రామాలతో పాటు, గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి, కొత్తపల్లి నల్లవల్లి, మంబాపూర్ గ్రామాలు పూర్తిగా అటవీ ప్రాంతాన్ని కలిగి ఉంటాయి. జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో సుమారు 5వేల ఎకరాల విస్తీర్ణంలో అడువులు కలిగి ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఫారెస్టు సెక్షన్ అధికారితో పాటు సుమారు నలుగురు బీట్ అధికారులు అడవులకు రక్షణగా విధులు నిర్వహిస్తున్నారు. గుమ్మడిదలలో ఫారెస్టు సెక్షన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న సెక్షన్ అధికారికి అదనంగా ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించటంతో సక్రమంగా కార్యాలయానికి రావటం లేదు. ఎప్పుడు కా ర్యాలయానికి వస్తారో, వెళ్తారో వెవరికి తెలియదు. దీంతో బీట్ అధికారులే అన్ని వారై అధికారాన్ని చలాయిస్తున్నారు. అడవుల నుంచి కలప అక్రమంగా రవాణ కావాలంటే బీట్ అధికారుల అనుమతులు తీసుకుంటారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీట్ అధికారులు కలప అక్రమార్కులతో కుమ్మకై కలప రవాణాను అడ్డుకోవటం లేదని అటవీ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. నామమాత్రంగా అధికారులు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అడవుల నుంచి అక్రమంగా తరలుతున్న కలపను అక్రమార్కులు ఆయా ప్రాంతాల్లోని పరిశ్రమలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అటవీ ప్రాంతంలోని విలువైన టేకు చెట్లను కూడా నరికి తరలిస్తున్నారు. ఏళ్ల కాలం నుంచి అక్రమాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించటం లేదు. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి కమాన్ వద్ద అవుట్ పోస్టు ఉన్నా, పోలీసులు కూడా కలప రవాణాను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విలువైన చెట్లను కాపాడేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ట్రాక్టర్‌లో తరలుతున్న కలప (ఫైల్)

ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నాం



కలప రవాణాను అడ్డుకునే విధంగా ఎప్పటికప్పుడు తనఖీలు చేపడుతూనే ఉన్నాం. కలప అక్రమంగా రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.

–రవి, ఫారెస్టు సెక్షన్ అధికారి

న్యూస్ బాక్స్

ఇంటర్మీడియట్‌లో చేరికకు దరఖాస్తుల ఆహ్వానం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని బొల్లారం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో 2017–18 గాను ఇంటర్మీడియట్‌లో చేరేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఈనెల 28వ తేదీలోపు విద్యార్థులకు తగిన సర్టిఫికేట్లతో తమను సంప్రదించాలని, స్పాట్ అడ్మిషన్ చేయించుకుంటామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిన్నారంలో ఫొటోగ్రఫీ దినోత్సవం

జిన్నారం(పటాన్‌చెరు): అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం జిన్నారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ఫొటోగ్రాఫర్లు జిన్నారంలో వేడుకలను జరుపుకున్నారు. ఎస్‌ఐ శ్రీని వాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా ఉత్సవాలకు హాజరై కేక్ కట్ చేశారు. ఫొటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన ఫొటోలను అందించాలని ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ ఫొటోగ్రాఫర్లకు సూచించారు. ఆయా గ్రామాలకు చెందిన ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా కాసాని జన్మదిన వేడుకలు

జిన్నారం(పటాన్‌చెరు):ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలను శనవారం జిన్నారంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గంగు రమేశ్ ఆధ్వర్యంలో జిన్నారంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ముదిరాజ్ సంఘం నాయకులు పుట్టి భాస్కర్, మల్లేశ్, శ్రీనివాస్, మహేష్‌లున్నారు.



రోగికి పండ్లు పంచుతున్న నాయకులు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

వర్షంతో ఇబ్బందులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు):పట్టణంలో శుక్రవారం రాత్రి నుంచి పడుతున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గాలులతో కూడిన వర్షం రావడంతో చాలామంది ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు భయపడ్డారు. కొన్ని చోట్ల చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. రాత్రి వేళల్లో పలు చోట్ల విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. రాత్రి వీచిన ఈదురు గాలులకు భెల్ టౌన్‌షిప్‌లో పలు చెట్లు నేలమట్టమయ్యాయి. వాటిని భెల్ టౌన్‌షిప్‌లో తొలగించారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వల్ప వర్షం పడుతూనే ఉంది. కొన్ని కాలనీల్లో రోడ్లపై నీరు నిలిచాయి. ఇంకా రెండు రోజులు వర్షాలు పడుతాయని దాని వల్ల మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



భెల్ టౌన్‌షిప్‌లో నేల కూలిన చెట్లు

గ్రామాల అభివృద్ధికి కృషి

జిన్నారం(పటాన్‌చెరు):మండల కేంద్రమైన జిన్నారంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మైలాన్ పరిశ్రమ జీఎం చలపతిరావు తెలిపారు, మండలంలోని ఆయా గ్రామాల్లో పలు కార్యక్రమాలను తమ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో రూ.7లక్షలతో మైలాన్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంటును నిర్మిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పనులు జరుగుతున్న తీరును శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిన్నారంలో ఆర్వోప్లాంటును నిర్మించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. తమ పరిశ్రమ యాజమాన్యం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులు పరిశీలిస్తున్న జీఎం

ఆలయ భూములను కాపాడాలి

జిన్నారం(పటాన్‌చెరు): బొంతపల్లిలోని వీరభద్రస్వామి దేవాలయ భూములను రక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు డిమాండ్ చేశారు. దేవాలయ భూములకు సంబంధించిన సర్వేను చేపట్టి, భూములను రక్షించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ గోపాల్‌కు వినతి పత్రాన్నిఅందించారు. గిద్దె రాజు మాట్లాడుతూ వీరభద్రస్వామి దేవాలయ భూములు పూర్తిగా అన్యాక్రాంత మ వుతున్నాయన్నారు. ఈ భూములకు సంబంధించిన సర్వేను చేపట్టేలా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏళ్ల కాలం నుంచి దేవాలయ భూములు సర్వే చేయాలని వినతి పత్రాలను అందిస్తున్నా అధికారులు స్పందించటం లేదన్నారు. అధికారులు భూములను కాపాడేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామాన్నరు. మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న రాజు తదితరులు

లోకల్ వాయిస్

నీటి సమస్య పరిష్కరించాలి



జిన్నారం(పటాన్‌చెరు):మండల కేంద్రమైన జిన్నారంలోని మూడో వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నాం. కాలనీలో బోరు వేసినా ఇప్పటి వరకు దానికి మోటారు బిగించటంలో స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారు. ఏడాది కాలంగా నీటి సమస్య ఉన్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. వార్డులో నీటి సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి.

– అనిల్‌రెడ్డి, జిన్నారం

12

మన పటాన్‌చెరు

సాక్షి

సంగారెడ్డి

ఆదివారం | ఆగస్టు | 20 | 2017



వెండితెర



లై:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక:
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

జయ జానకి నాయక:
సంగీత(రామచంద్రాపురం)

ఫిదా:
జ్యోతి 70ఎం.ఎం.

జయ జానకి నాయక:
జ్యోతి(బొల్లారం)



అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

గుమ్మడిదల మండలం బొంతపల్లి కమాన్ నుంచి వీరభద్రస్వామి దేవాలయానికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా భారీ వాహనాలు ఉంటున్నాయి. వచ్చి పోయే వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు చర్య లు తీసుకోవాలి - జిన్నారం(పటాన్‌చెరు)

ప్రమాదకరంగా యూటర్న్‌లు

రామచంద్రాపురం(పటాన్‌చెరు):జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు సైబరాబాద్ ట్రాఫిక్‌పోలీసులు పలు మార్పులు చేశారు. ప్రధానంగా అశోక్‌నగర్, రామచంద్రాపురం, బీరంగూడ వద్ద చౌరస్తాలను మూసేశారు. వాటికి కొద్ది రూపంలో యూటర్న్‌లను ఏర్పాటు చేశారు. దీని కారణంగా కొంత మేరకు ప్రమాదాలు తగ్గాయి. కాని యూటర్న్‌ల వద్ద సిమెంట్ దిమ్మెలను పెట్టారు. సిమెంట్ దిమ్మెలకు రేడియంలు లేకపోవడంతో రాత్రి వేళల్లో వాహనాలు దిమ్మెలను ఢీ కొంటున్నాయి. వీటితోపాటు యూటర్న్‌ల వద్ద ఎలాంటి విద్యుత్ దీపాలు లేకపోవడంతో సమస్య మరింత తీవ్రతరంగా మారింది. ఈ రహదారిపై కొత్తగా వచ్చే వారికి యూటర్న్‌లు తెలయక వేగంగా దూసుకుపోతున్నారు. దాంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. రోడ్డు దాటాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా పలు చోట్ల వాహనదారులు రాంగ్‌రూట్‌లలో రావడంతో వాహనదారులు తికమకపడుతున్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో సమస్య మరింత జఠిలంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూటర్న్‌ల వద్ద ఉన్న సిమెంట్ దిమ్మెలకు రేడియంలు అంటించడంతోపాటు కూడళ్ల వద్ద బాగా కాంతి వచ్చే లైట్లను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన యూటర్న్

వర్గీకరణపై మరింత ఒత్తిడి తెస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఇటుక రాజు

పటాన్‌చెరు:షెడ్యూల్ కులాల వర్గీకరణ కోరుతూ ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకవస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ ప్రతినిధులు అన్నారు. శనివారం పటాన్‌చెరు మండలం పరిధిలోని ముత్తంగిలో ఆ సమితి రాష్ట్ర ముఖ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బలంగా ఒత్తిడి చేయాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ఉద్యోగ నియామకాల్లో సమగ్ర సర్వే రిపోర్టు ప్రకారం జనాభా నిష్పత్తి ప్రకారం ఉద్యోగులను భర్తీ చేయాలని కోరుతామన్నారు.

నీరు నిల్వకుండా చర్యలు తీసుకోండి

రామచంద్రాపురం(పటాన్‌చెరు):జాతీయ రహదారిపై నీరు నిలవ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి వెంకటరాజ్యం డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అశోక్‌నగర్, ఎంఎన్ఆర్ చౌరస్తా వద్ద స్వల్పపాటి వర్షాలకు డివైడర్ల వద్ద నీరు నిలుస్తుందని తెలిపారు. దాని కారణంగా భారీ వాహనాలు వెళ్లినప్పుడు పక్కన వెళ్లేవారిపై నీళ్ల పడుతున్నాయని వివరించారు. అక్కడే ఉన్న సర్వీస్ రోడ్డు పూర్తిగా జలమయవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై పడిన వర్షపునీరు పోయేందుకు కాల్వలను నిర్మించడం జరిగిందన్నారు. కాని కొంతమంది అందులో మట్టి పోసి వారి దుకాణాల ముందు రోడ్డు చేస్తున్నారని దాని కారణంగా నీరు నిలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వచ్చిందంటే ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదన్నారు.

న్యూస్ బాక్స్

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



జిన్నారం(పటాన్‌చెరు):గుమ్మడిదల మండలంలోని దోమడుగు గ్రామంలోని డాన్ బాస్కో పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడాపోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికై న విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 33మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే కబడ్డీ, ఖోఖో, వాల బాల్ పోటీలకు ఎన్నికయ్యారన్నారు. ఇందుకు కృషి చేసిన పీఈటీతోపాటు ఇతర ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

ఫొటోగ్రాఫర్లకు అండగా ఉంటాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పటాన్‌చెరు:ఫొటోగ్రాఫర్‌ల సమస్యల పరిష్కారానికి తాము సిద్ధంగా ఉంటామని వక్తలు భరోసా నిచ్చారు. శనివారం స్థానిక జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరు ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పటాన్‌చెరు ఎంపీపీ శ్రీశైలం యాదవ్, రామచంద్రాపురం ఎంపీపీ యాదగిరి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు గడీల శ్రీకాంత్‌గౌడ్, కార్పొరేటర్ శంకర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పనాగేశ్ యాదవ్‌లు పాల్గొని ప్రసంగించారు. ఫొటోగ్రాఫర్లకు తామ అన్ని వేళలా అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ఫొటో ఎగ్జిబిషన్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.

Zone Guide

వంట గ్యాస్ సమాచారం

పటాన్‌చెరు టౌన్ :పటాన్‌చెరు పట్టణంలోని హెచ్‌పీ వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి ఒక్క రోజులోనే సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ తెలిపారు.ట్రాన్స్‌పోర్టు ద్వారా 24 గంటల సమయం పడుతుందని చెప్పారు.గ్యాస్ బుకింగ్‌కు 9666023456ను సంప్రదించాలని తెలిపారు. సమస్యలు ఉంటే 08455–242865 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరుటౌన్: ప్రభుత్వ ఆస్పత్రికి ఆదివారం డాక్టర్ రత్నశ్రీ విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి సోమవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

23న ఇంటర్వ్యూలు

పటాన్‌చెరు టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు సంగారెడ్డిలో కామర్స్ విభాగంలో బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ కోసం ఈ నెల 23న ఉదయం 11 గంటలకు పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంగ్లీష్ మీడియంలో ఎంకామ్ పూర్తిచేసి కనీసం 55శాతం మార్కులు పొంది ఉన్నవారు ఇంటర్వ్యూకు హాజరు కావాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

పటాన్‌చెరు:బంగారు తెలంగాణ సాధనలో భాగంగా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు మండలం పరిధిలోని భానూర్, క్యాసారం గ్రామాల్లో ఆయన పర్యటించారు. భానూర్‌లోని లహరి కాలనీలో వినాయక మండపం, క్యాసారంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఇంటర్వ్యూ

అంశం: గణేష్ ఉత్సవాలు

రామ్‌రెడ్డి

అమీన్‌పూర్ సీఐ



ప్రశ్న: గణేష్ ఉత్సవాలకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

జవాబు : ఉత్సవాల నిర్వహణకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నాం.ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి.

ప్రశ్న: అనుమతుల కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి ?

జవాబు : దరఖాస్తులు పోలీసు స్టేషన్‌లో అందుబాటులో ఉన్నాయి.దరఖాస్తులో మండపాల ఏర్పాటు విధి విధానాలు, జాగ్రత్తలు, సూచనలు పొందుపరిచాం.ఉత్సవ కమిటీలు వాటిని కచ్చితంగా పాటించాలి.

ప్రశ్న: డీజేలకు అనుమతి ఉందా ?

జవాబు : గణేశ్ ఉత్సవ కమిటీల నిబంధనలు మేరకు మండపాలు, చిన్న మైకులు ఏర్పాటు చేసుకోవాలి. పూజ సమయంలో వాడుకోవాలి.డీజేలకు అనుమతి లేదు.

ప్రశ్న: బలవంతపు చందాలు చేసే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జవాబు :ఉత్సవ కమిటీలు బలవంతపు చందాలు వసూళ్లు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.ఎవరైనా బలవంతంగా వసూళ్లు చేస్తే సమాచారం అందించాలి.

–పటాన్‌చెరు టౌన్

హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 99854 89901, సంగారెడ్డి రూరల్: 77021 08156, సంగారెడ్డి అర్బన్: 95737 01997, సంగారెడ్డి జోన్: 85019 25249, సదాశివపేట:97053 47294
సదాశివపేట రూరల్: 93464 69540, కొండాపూర్: 99893 26068' హత్నూర: 99669 10336, సంగారెడ్డిక్రైం: 94935 37021

public voice

మురుగు కాల్వలు నిర్మించాలి



సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో ప్రధాన మురుగు కాలువ నిర్మాణం లేకపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉంది.దీంతో తరచుగా మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి.అయినా మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఫాగింగ్ చేయడం లేదు.

-చండీశ్వర్

ఇబ్బందులు పడుతున్నాం



మున్సిపల్‌లోని 9 వ వార్డులోని ప్రధాన మురుగు కాలువను శుభ్రం చేయకపోవడం, ఇళ్ల మధ్యన చేపట్టిన పనులను అర్ధాంతరంగా నిలిపి వేయడంతో ఆరు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.ముందే వర్షాకాలం కావడంతో ప్రధాన కాలువను శుభ్రం చేయక పోవడంతో దోమలతో పాటు దుర్గంధం వ్యాప్తి చెందుతోంది -నర్సింహాగౌడ్, బ్రాహ్మణవాడ

రోడ్డు గతుకులమయం



సంగారెడ్డి పాత పట్టణ పరిధిలోని బ్రాహ్మణవాడలో ప్రధాన రహదారులు సక్రమంగా లేకపోవడం, రోడ్డంతా నీటి కనెక్షన్ల కోసం తవ్వడంతో గతుకులమయంగా మారింది.దారి గుండా ప్రయాణం చేయాలంటే వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.

-శ్రీశైలం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ఫొటోగ్రఫీకి దర్పణం



సంగారెడ్డి ఐబీ గెస్ట్‌హౌస్ నుంచి వెళ్తు న్న ఒంటెద్దు బండిని వాహన అద్దంలో 'సాక్షి' కెమెరా ఇలా బంధించింది

-సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

భక్తిశ్రద్ధలతో పూజలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్లో గల వేంకటేశ్వరాలయంలో చివరి శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో పూజలను నిర్వహించేందుకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. సుప్రభాత సేవ, అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించి ఆ కలియుగ వేంకటేశ్వరుని తనవితీరా దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వేంకన్న, ఉప సర్పంచ్ ఒగ్గ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పోచన్న, సంగన్నపటేల్‌లున్నారు.

కరాటే పోటీల్లో చిన్నారి ప్రతిభ



మవతే కా షిటోర్యా కరాటే 16వ జాతీయ స్థాయి పోటీల్లో సంగారెడ్డికి చెందిన ఎనిమిదేళ్ల చిన్నారి సిసిలియ ప్రతిభను చాటింది.ఈ నెల 12 నుండి 13 వరకు చెన్నై జేజే ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బాలబాలికల పోటీలలో ప్రతిభ కనబరచి మూడో స్థానంలో నిలిచింది. స్థానిక కరుణ హైస్కూల్లో 4వ తరగతి చదువుతున్న సిసిలియ 25 కిలోల విభాగంలో బ్రౌన్ బెల్ట్‌ను సాధించింది. ఆలిండియా అధ్యక్షుడు జేఎస్ కళనిమణి చేతుల మీదుగా మెమెంటోను పొందింది.మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని రాష్ట్రానికి, తల్లిదండ్రులకు,కోచ్ ఆంథోనిజ్యోతికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని స్కూల్ ప్రిన్సిపల్ దీప, ఉపాధ్యాయ బృందం అభినందించారు. -సంగారెడ్డిజోన్

నేత్రపర్వం



సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోనిఎడ్లబజార్ బసవేశ్వర మందిరంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణ మహోత్సవం అనంతరం శుక్రవారం రాత్రి దేవతమూర్తుల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు తిలక్‌రోడ్డు మీదుగా శ్రీ బసవేశ్వర విగ్రహం వరకు చేరుకుంది.

సమస్యల్లో గణేష్‌నగర్

సంగారెడ్డి టౌన్: పట్టణంలోని 21వ వార్డు గణేష్‌నగర్ వాసులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా నాలాతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. పూర్తి స్థాయిలో నాలాను నిర్మించాల్సి అవసరం ఉంది. నారాయణరెడ్డి కాలనీ, మార్క్సనగర్, సాయిమాణిక్యనగర్, సంజీవ్‌నగర్, గణేష్‌నగర్ పరిధిలో రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉంది. కాలనీ పరిధిలో కుక్కల బెడదతో పాటు మురుగు కాలువలతో పాటు ప్రధాన నాలా వలన దోమలు ఎక్కువై కాలనీలో స్వైర విహారం చేస్తున్నాయి. సమస్యలను ఎంత కాలంలో పరిష్కరించి ప్రజల ఇబ్బందులను దూరం చేస్తారు. కాలనీ సమస్యలకు కలుపుకోవాలి. ప్రధాన రహదారి నుండి మోర్ సూపర్ మార్కెట్ పక్కనుండి వెళ్లే రహదారి నారాయణ్ రెడ్డి కాలనీ, మార్క్స నగర్ ను కలుపుతున్న రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. వందలాది మంది ప్రయాణికులకు పాదచారులకు ఇబ్బందికరంగా ఉంది వర్షం పడితే నీరు నిలిచి రాకపోకలకు అవరోధంగా మారింది . ఐటీఐ రోడ్డు పక్కన కాలువ నిర్మించకపోవడంతో మురుగు నీరు రోడ్డు పైకి వచ్చి దుర్గంధం వెదజల్లుతోంది. మురుగు కాలువ నిర్మించాల్సి ఉంది.

కౌన్సిలర్ వాయిస్



ఇప్పటికే వార్డు పరిధిలో 30 శాతం అభివృద్ధి జరిగింది. ఈ వార్డుతో పాటు వివిధ వార్డుల నుంచి వచ్చే మురుగు నీరు ప్రధాన నాలా ద్వారా పట్టణ వెలుపలికి వెళ్తోంది. ఈ ప్రధాన నాలా వార్డు పరిధిలో ఉంది. దీని నిర్మాణం కోసం రూ.5 నుంచి 6 కోట్లు అవసరంఅవుతాయి. ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. నారాయణరెడ్డి కాలనీ,మార్క్సనగర్, సాయి మాణిక్యనగర్, సంజీవ్‌నగర్, గణేష్ నగర్ పరిదిలో 65 లక్షల రూపాయాల నిధులు మంజూరు అయినందున వచ్చే మాసంలోపు ఆయా కాలనీల పరిధిలో రోడ్లు వేయడం జరుగుతోంది. దీంతో మొత్తం 60 శాతంఅభివృద్ధి పూర్తి అవుతుంది. పదవికాలం ముగిసేలోపు వందశాతంఅభివృద్ధి చేస్తా.

-గోవర్ధన్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్

12

మన సంగారెడ్డి

సాక్షి సంగారెడ్డి

ఆదివారం | ఆగస్టు | 20 | 2017



వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

లై: సితార

జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15

నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

క్రీడాకారుల ఎంపిక



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని గిర్మాపూర్‌లోని గురుకుల పాఠశాలలో శనివారం అండర్ 14, 17 పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెట్‌లకు సంబంధించి 450 మంది పాల్గొనగా 160 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు పీఈటీలు ప్రసన్న, కవిత, రాంచెంద్రం, జనార్దన్, రాజుగౌడ్, రహీంలు తెలిపారు.

ఆలయ వార్షికోత్సవం



సదాశివపేట: పట్టణంలోని కోహిర్ బేస్‌లో గల కాశీ విశ్వేశ్వర శివాలయం ఏడో వార్షికోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం పూజారి మహేశ్ స్వామి ఆధ్వర్యంలో గణపతి, గిరి, నవగ్రహాల పూజలు నిర్వహించారు, రుద్రాభిషేకం మొదలైనవి నిర్వహించారు.

స్వామిగౌడ్ ప్రత్యేక పూజలు

సంగారెడ్డి రూరల్: మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్ పేట పరిధిలోని హనుమాన్‌గడ్డలోని హనుమాన్ ఆలయంలో శని త్రయోదశిని పురస్కరించుకొని నిర్వహించిన పూజల్లో శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అశోక్, చిల్వెరి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంసింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పెరట్లో పూల సొబగులు

సంగారెడ్డిలోని ఒక ఇంటి ఆవరణలో పెంచిన మొక్కలకు రంగురంగుల పూలు పూశాయి. ఈ పువ్వులు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.
-కొండాపూర్(సంగారెడ్డి)

నాటిన మొక్కలను సంరక్షించాలి

సదాశివపేట(సంగారెడ్డి): నాటిన మొక్కలను సంరక్షించి చెట్లుగా పెంచినప్పుడే హరితహారం కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు, మూడో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ పరిధిలోని వెంకటాపూర్ రోడ్డులోగల పట్టణ పద్మశాలి శ్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆకుపచ్చని అవరణ కోసం, పసిడి పచ్చని తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు, ఆడవి సంపదను త్వరితగతిన పోషించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. ప్రతిష్టాత్మంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఛాలెంజ్‌గా తీసుకుని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు, పట్టణ పరిధిలోని ప్రతి శ్మశాన వాటికల్లో ఆయా వర్గాల ప్రజలు సామూహికంగా మొక్కలు నాటి ఆకుపచ్చగా తయారు చేయాలన్నారు, కార్యక్రమంలో



మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

మున్సిపల్ చైర్‌పర్సన్ పట్నం విజయలక్ష్మి, వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ కమిషనర్ ఇస్హాక్‌ఆబ్‌ఖాన్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్‌ఐ వీరేశం, చేనేత సహకారం సంఘం పట్టణ అధ్యక్షుడు చింతా గోపాల్, బీసీ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ పట్నం సుభాష్, పాతకేరి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు చిలువరి రవి,, ఉపాధ్యక్షుడు జనార్ధన్, కార్యదర్శి కొంగరి ప్రభు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించాలి

సదాశివపేట: గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాల గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి డా. సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు, శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో యువత కోసం స్వచ్ఛత అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ తాడేపల్లి పతంజలి, ఎన్ఎస్ఎస్ ఇన్‌స్ట్రక్టర్ రవితేజ, ప్రోగ్రాం అధికారులు జగదీశ్వర్, లచ్చయ్య, అధ్యాపకులు సురేందర్‌రెడ్డి, జ్యోతి, శరవయ్య, రియాజ్, మాధవి, మంజుల, గంగాధర్‌లున్నారు.

శని త్రయోదశి పూజలు

సంగారెడ్డి రూరల్:కంది మండల పరిధిలోని ఎర్దనూర్ శివారులోని శనీశ్వర ఆలయంలో శనిత్రయోదశిని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు శనిదేవునికి జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, అలంకరణం, తైలాభిషేకం, మహాపూజ, హవనం,మహా మంగళ హారతి నిర్వహించారు.ఆలయ పీఠాధిపతిఠాకూర్ సూర్యప్రతాప్‌సింగ్ స్వామిజీ, సుధీర్‌సింగ్, సునీల్‌సింగ్, శక్తిసింగ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యల్లో పాల్గొన్నారు.

లాకౌట్ ఉపసంహరించుకోవాలి

సంగారెడ్డి క్రైం: పట్టణ శివారులో గల ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ పరిశ్రమ లాకౌట్ నిర్ణయాన్ని యాజమాన్యం విరమించుకోవాలనీ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ ప్రియదర్శిని పరిశ్రమల్లో 30 ఏళ్ల నుండి 2 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. యాజమాన్యం వివిధ కారణాలతో మూసేయాలని చూడడం సమంజసం కాదన్నారు.దీంతో 2 వేల మంది కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం లాకౌట్ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

సంగారెడ్డి జోన్:జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో పుష్కరకాలంగా పని చేస్తున్న ఉద్యోగ భద్రత లేదని, సెర్ఫ్ హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని మండల సమాఖ్య అకౌంటెట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం సభ్యులు శనివారం శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కనీసవేతనం రూ. 18,500 ప్రతి నెల సెర్ఫ్ నుండి అందించాలని, ఆరోగ్య భద్రత, బీమా కల్పించాలని, ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. చైర్మన్‌ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కవిత, శోభన్, పద్మ, మహేష్, కల్పన, మంజుల ఉన్నారు.

Zone Guide

నేడు లక్ష బిల్వార్చన

సంగారెడ్డి జోన్: సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా గల వీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో అఖండ లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు మరెల్లి అడివప్ప, ప్రధాన కార్యదర్శి శివరాజ్ పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేడు 'చలో శంషాబాద్'

కొండాపూర్(సంగారెడ్డి): 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉపాధ్యాయ, ఉద్యోగులకు సీపీఎస్ శాపంగా మారిందని టీసీపీఎస్ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటకం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్‌తో ఈ నెల 20న శంషాబాద్‌లో మహార్యాలీతో పాటు సమరశంఖం సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంగారెడ్డి క్రైం: గురుకుల వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సంగారెడ్డిలో ఆర్‌సీఓ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో గురుకుల వసతి గృహాల్లో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. ఽ ఇప్పటికైనా అధికారులు విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలనీ లేని పక్షంలో సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: చీడపీడల నివారణ



ఏవీజీకే ప్రసాద్
వ్యవసాయాధికారి

ప్రశ్న: పత్తిపంటకు ఏఏ చీడపీడలు సోకుతాయి?

జవాబు: పత్తిపంటకు ముఖ్యంగా రసం పీల్చు పురుగు, గులాబిరంగు పురుగు, ఎర్రనల్లి, తెల్లదోమ, పచ్చదోమ తదితర చీడపీడలు సోకుతాయి.

ప్రశ్న: చీడపీడల నివారణకు ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి?

జవాబు: పత్తి మొక్కలపై వేప నూనెను 10 రోజులకు ఒకసారి స్ప్రే చేయడం వల్ల ఏ పురుగు మొక్కను ఆశించదు.నత్రజని ఎరువులు తక్కువ మోతాదులో వాడాలి.ముఖ్యంగా కలుపు నివారణ సకాలంలో చేపట్టి పంట పొలాలను శుభ్రంగా ఉంచాలి

ప్రశ్న: పంటకు ఏవైనా చీడపీడలు సోకితే ఎలాంటి మందులు పిచికారీ చేయాలి?

జవాబు: మొక్కలకు ఏవైనా చీడపీడలు సోకితే మోనోక్రోటోపాస్ 2 మిల్లీ , లీటరు నీటిలో కలిపి లేదా ఎసిపేట్ 2 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి

ప్రశ్న: పత్తి పొలాల్లో వర్షపు నీరు నిలిస్తే పంట దెబ్బతింటుందా?

జవాబు: పత్తి పొలాల్లో నీరు నిలిచినట్లయితే లోతు కాలవలు తీసి నీటిని బయటకు పంపాలి.పొలాల్లో నీరు నిల్వ వుంటే మొక్కల వేర్లు మురిగిపోయి ఎండి పోతాయి

-సంగారెడ్డి రూరల్